అక్టోబర్ - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| అభివృద్ధి | | 05 |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | |
| క్రైస్తవులు భయపడతగునా | | 06 |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | |
| ఎస్తేరు | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| ఏడు సంఘాలు | | 11 |
| | బ్రదర్ కె. సామ్రాట్ | |
| దేవుడు - సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 13 |
| యోసేపు | మామయ్య కథలు | 14 |
| | రెవ.డా॥కె. జోసఫ్‌గారు | |
| వై.యస్.వెంకటరెడ్డి... | | 16 |
| | సాక్ష్యము | |
| లోకంతీరు | ఇమ్మానియేల్ రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | | 23 |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | |



**ప్రధాన సంపాదకులు :**

**రెవ.డా॥ కె. జోసఫ్**

**సర్క్యులేషన్ :**

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లాపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416


**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

**INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP**

**EVANGELISM**
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పత్రిక పొందుచున్న వారిలో నూటికి 95 మంది కూడ ఒక్కసారయినా చందా పంపనివారే వున్నారు. వారికి పత్రిక పంపించకూడదని అనుకొంటే, మాకొచ్చే ఉత్తరాలలో నూటికి పది మేము మీ పత్రిక ఫలాని వారి దగ్గర చూచి ఆత్మీయ మేలులు పొందాము. కనుక మాకు కూడ ఈ క్రింది అడ్రసుకు పత్రిక పంపండి చందా పంపిస్తామని రాసిన వాళ్ళు ఉన్నారు. వారందరికి మేము యధార్ధమైన హృదయముతో పత్రిక వెంటనే పంపిస్తున్నాము. కాని అలా పత్రిక పొందిన వారు ఒక్కరయినా చందా పంపలేదు. కాని మేము పత్రిక పంపటం మానలేదు. మా చందాదారులలో కొందరు వారి స్నేహితులయిన వారికి కూడ వారే చందా కట్టి పత్రిక పంపమనిన వారున్నారు. కొందరు మేము ప్రతి నెలా 200 రూపాయలు ఇస్తామన్న వారు కూడా ఉన్నారు. కొందరు వారి శక్తికి మించి చందా ఇచ్చే కూడా వారున్నారు.

ఏది ఏమయినా, ఈ పత్రిక ప్రభువు నామమునకు మహిమ కలిగేటట్టు - అనేక ఆత్మలకు మేలు కలిగేటట్లుగా, ప్రతి పత్రిక ఒక సువార్తకునిగా పని చెయ్యాలని మేము ప్రభువుని ప్రార్ధిస్తున్నాము. ఈ పత్రిక యాజమాన్యము ప్రభువుచే నడిపించబడి వ్యక్తిగతమైనందున, పోషిస్తున్నది ప్రభువు అయినందున మేము మా ఉద్దేశపూర్వకముగా ఈ పత్రికను ఎవరికి నిలుపు చేయలేదు. పత్రిక కావాలా? వద్దా? అని పోస్ట్‌కార్డ్ ద్వారా మేము అడిగితే కనీసం సమాధానం ఇవ్వని వాళ్ళకి వరుస క్రమంలో నిలుపు చేస్తున్నాము. కాబట్టి దేవుని కార్యము జరగాలి అనుకుంటే పత్రికను పొందేవాళ్లు కనీసం సంవత్సర చందా అయినా కట్టాలని అభ్యర్ధిస్తున్నాము.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

17

# బర్నబా

**(అపొస్తలుడు రెండవభాగం)**

**– కొడవటికంటి**

గత కొద్ది మాసములుగా యెరూషలేము అంతియొకయ సంఘాలలో జరిగిన సంఘటనలు పౌలునే కాక బర్నబాను కూడా బహుగా కలవరపరచినవి. ఆ సంఘంలో అంటే యూదా క్రైస్తవులు అన్యజనాంగ క్రైస్తవులు యూదా క్రైస్తవులు ఈ మతం యూదా మతంలో ఒక భాగమని అది వారి హక్కు అని క్రీస్తునందలి విశ్వాసం మాత్రమే చాలదు మోషే నియమించిన ఆచారం ప్రకారం సున్నతి పొంది యూదునిగా మారిన తర్వాత క్రీస్తుత్వము సిద్ధిస్తుంది అని అన్యజనాంగములను బాధిస్తున్నట్లుగానే తమతో ప్రభువు స్థాపించిన సంఘాలలో కూడా యూదా క్రైస్తవులు అధికారం చెలాయిస్తున్నారేమో కనుక ఏ పట్టణాలలో ప్రభువు వాక్యం ప్రకటించితిమో ఆయా పట్టణాలలో ఉన్న సహోదరుల యొద్దకు తిరిగి వెళ్ళి వారేలాగున్నారో మనం చూతమని పౌలు బర్నబాతో అన్నాడు.

“అలాగే, మార్కుని సిద్ధపడమని చెపుదాం” అన్నాడు బర్నబా.

“మార్కా!” అని ఆశ్చర్యపోయాడు పౌలు.

“అవును, మార్కే అందుకేగా యెరూషలేమును విడచి మనతో ఉంటున్నది” అన్నాడు బర్నబా.

“అది సరే మనం మరలా విదేశీసేవకు వెళ్తామని యెరూషలేములో అనుకోలేదు కదా!” అన్నాడు పౌలు.

“ఒకవేళ వెళ్తే అతనిని వెంట తీసుకొని వెళ్తానని మా అక్కకి మాట యిచ్చాను, అదీకాక ఇప్పుడు పెద్దవాడయ్యాడు కదా!” అన్నాడు బర్నబా.

“పంఫూలియాలో సేవ కొరకు మనతో కూడా రాక పెర్గెలో మనలను వదిలి వెనుకకు తిరిగిన వానిని మరలా వెంట తీసికొని వెళ్లుట మంచిది కాదు” అన్నాడు పౌలు.

“మనిషి ఒకసారి పొరపాటు చేస్తే మాటిమాటికి అలానే చేస్తాడా?” అన్నాడు బర్నబా.

“నీకు నీ మేనల్లుడని ప్రేమ వుండవచ్చు కాని, నువ్వు అతనిని ఎంత ప్రేమిస్తున్నావో నేను కూడా అలానే ప్రేమిస్తు న్నాను. అయితే సేవ విషయం మాత్రం మనుష్యులతో రాజీ పడలేను” అన్నాడు పౌలు.

“ప్రేమ అనేది హృదయంలో ఉంటే తప్పులు కనిపించవు” అన్నాడు బర్నబా.

“ఇక్కడ నేను తప్పులు ఎన్నటం లేదు. అతని హృదయం యేసు సేవకు పూర్తిగా సిద్ధపడలేదు. కనుక ఈసారికి అతను ఇక్కడే ఉండి తీతుకు సహకారిగా తర్ఫీదు పొందమని చెప్పు” అన్నాడు పౌలు.

“మార్కు లేకుండా నేను బయలుదేరటానికి నాకు నడిపింపు లేదు” అన్నాడు బాధగా.

“మార్కును తీసుకొని పోవుటకు నాకు నడిపింపులేదు కనుక నీవు మార్కును వెంట తీసుకొని కుప్ర మీదుగా పంఫూలియా వైపుకు రా. నేను సీలను వెంటబెట్టుకొని తార్సు మీదుగా వస్తాను” అన్నాడు పౌలు.

“ఈ పద్ధతి బాగుంది” అన్నాడు బర్నబా.

ఇద్దరూ ఒకరిని ఒకరు కౌగలించుకొని విడిపోయారు.

ఆ మరునాడు బర్నబా మార్కును వెంటబెట్టుకొని సెలూకయకు బయలుదేరాడు. గుర్రపు బగ్గీలో కూర్చున్న బర్నబా హృదయం ఎన్నో రకాలుగా సుడులు తిరుగుతుంది. పౌలు తోడులేని ప్రయాణం ఊహించటం కూడా కష్టంగానే ఉన్నది. జీవితం ఎన్ని మలుపులు తిరుగుతున్ననూ ఈ విధంగా విడిపోవడం కూడా ప్రభువు చిత్తమే కాబోలు అనుకున్నాడు. ఓడ కుప్రలోని సాలమీ ఓడరేవు సమీపించే కొలది హృదయం కొంత తేలికపడింది. మొదటిసారిగా కుప్ర వచ్చినప్పుడు పౌలు పౌలుగా ఉన్నాడు. ఇప్పుడు

పౌలు అనే పేరే జ్ఞప్తిలో లేదు. పౌలు మాత్రమే నేటి నూతన విశ్వాసులకు తెలుసు. పౌలుతో లేని బర్నబా కూడా మరువబడతాడు కాబోలు అనుకున్నాడు.

సాలమిలో ఓడ దిగి దగ్గరలో ఉన్న సత్రంవైపు నడిచారు. మార్కు మౌనంగా వెంబడిస్తున్నాడు. అది గమనించిన బర్నబా "ఏమిటి ఆలోచన" అన్నాడు మార్కు వైపు కూడా చూడకుండానే.

"మరి పౌలాలు ఇళ్ళు అన్ని అన్ని అపొస్తలుల పాదముల యొద్ద పెట్టావు కదా! ఒక్క ఇల్లైనా ఉంచుకుంటే" అన్నాడు.

బర్నబా చిన్నగా నవ్వేడు. "మనం ఇక్కడ నిలకడగా ఉండము. పౌలు అన్నట్లు ప్రపంచమంతా మన పొలమై నప్పుడు ఇల్లెందుకు" అన్నాడు.

"ఇప్పుడు ఎక్కడికి వెళ్దాము?" అన్నాడు మార్కు.

'సిటియము' అక్కడైతే రాగి గనులలో ఏదైనా పని దొరుకుతుంది. అక్కడ శిష్యులు ఉన్నారు. మందిరంలో ఉండవచ్చును కదా! మార్కుకు బహు దుఃఖం వచ్చింది. ఎంతో మంది పనివారితో పని చేయుంచుకున్న ధనవంతుడు నేడు చిన్న పనికోసం... అనుకున్నాడు.

జీవనోపాధికై కష్టపడుతూ సేవ ఎలా చేస్తారు? అన్నాడు మార్కు. పగలు స్వహస్తములతో పనిచేసి కష్టపడి రాత్రులు సేవచేయాలి.

సిటియమ్‌లోని విశ్వాసులు బర్నబాని, మార్కుని చూడగానే చాలా సంతోషించారు. కొంతకాలం ఇక్కడనే గడిపి తరువాత ఆసియా మైనరుకు వెళ్తామని చెప్పారు. 'ఇగ్నేటియస్' వారిని తన యింటికి తీసుకొని వెళ్ళి బస ఏర్పాటు చేసాడు. పదిరోజులు గడిచిన తరువాత ఇగ్నేటియస్ అక్కడి సంఘమును నడిపిస్తున్న పద్ధతి చాలా నచ్చింది.

"ఉదయాన్నే పాపు పట్టణమునకు ప్రయాణం" అన్నాడు బర్నబా ఇగ్నేటియస్‌తో. అదిరిపోయినట్లు బర్నబా వైపు చూశాడు ఇగ్నేటియస్.

"వద్దు వద్దు పాపు వెళ్ళవద్దు" అన్నాడు ఆత్రుతగా.

బర్నబాకి అర్థంకాక "ఎందుకు?" అని అడిగాడు.

"అక్కడికి వద్దు, అక్కడ బర్‌యేసు అదే ఎలుమ ఇప్పుడు మంచి పలుకుబడి కలిగిన స్థానంలో ఉన్నాడు" అని అన్నాడు. మరలా నిదానంగా "సెర్గిపౌలస్ సభలో పౌలు గారు, నీవు కొంతకాలము గ్రుడ్డివాడవై సూర్యుని చూడ కుందువని చెప్పినప్పుడు అతను కొంతకాలం మాత్రం గ్రుడ్డివాడుగా ఉండి మరలా చూపు పొందాడు. తరువాత అతను మిమ్ములను చంపుతానని ప్రతినపూనాడు. అక్కడికి పోవటం క్షేమం కాదు" అన్నాడు బ్రతిమిలాడినట్లు.

"తనను రాళ్ళతో చనిపోవునట్లు కొట్టిన లుస్త్రకు కొన్ని నెలలలోనే తిరుగు ప్రయాణంమైనప్పుడు నేను కూడా మీలాగానే పౌలును వారించాను. అప్పుడు ఏమన్నాడంటే 'జీవము, మరణము ప్రభువు చేతిలోనే ఉన్నవి' అని అన్నాడు" అని బర్నబా ప్రయాణమునకు సిద్ధపడమని మార్కుతో చెప్పాడు.

పాపు వచ్చినప్పుడు అక్కడి శిష్యులు సంతోషించారు. కుప్రలోనే స్థిరముగా ఉండి సేవ చెయ్యమన్నారు. సంఘము దాటి బయటకు వెళ్ళవద్దని చెప్పారు.

కాని బర్నబా ఒప్పుకోలేదు. "మన ప్రభువైన యేసుక్రీస్తు పేరు కొరకు మమ్ములను మేము అప్పగించుకొనలేదా?" అన్నాడు.

రెండు నెలలు గడచిన తర్వాత సాయంకాల ప్రార్థనకు వెళుతున్నప్పుడు తల వెనుక భాగము మీద ఏదో దిమ్మె పడినట్లు అయింది తల త్రిప్పబోయేటంతలో కొన్ని వందల రాళ్ళు ముఖం మీద, శరీరమంతా వర్షంవలె కురిశాయి. మోకాళ్ళ మీదకు వంగి "ప్రభువా, ఈ గడ్డ మీద పుట్టాను. ఇక్కడ నుండి నీ దగ్గరకు చేర్చుకుంటున్నావా?" అన్నాడు.

'ఆదరణ పుత్రుడు' ఆదరణకర్తతో కలిసి పరమున చేర్చబడ్డాడు. **(సమాప్తం)**

**వచ్చేనెల నుండి 'అపొస్తలుడు' మూడవభాగం**

**'తిమోతి'** ప్రారంభమవుతుంది

# అభివృద్ధి

నేడు ప్రపంచమంతయు లోక సంబంధమైన అన్ని విషయములందు అభివృద్ధి పొందుచున్నది అన్నది ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. ఔను. శాస్త్రీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుచున్నదని నిస్సందేహంగా చెప్ప వచ్చును. 200 సం॥ల క్రితం ఉన్న ప్రపంచానికి ఇప్పటి ప్రపంచానికి ఎంతో వ్యత్యాసముంది. అప్పటి ప్రయాణ సాధనాలు వేరు, ఇప్పటి ప్రయాణ సాధనాలు వేరు. అప్పుడు దక్షిణ భారతదేశం నుంచి 2 వేల మైళ్ళు కూడాలేని కాశీ పట్టణానికి (కలకత్తా) వెళ్ళి రావడానికి కొన్ని సం॥లు పట్టేది. అందుకే కాశీకి పోయిన వారు కాటికి పోయినట్లే అనే సామెత కూడ పుట్టింది. ఇప్పుడైతే మద్రాసులో ఉదయం టిఫిన్ చేసి విమానంలో కాశీకి పోయి మధ్యాహ్న భోజనానికి తిరిగి మద్రాసు చేరవచ్చు. అసలు ఒక్కరోజులో ప్రపంచాన్నే చుట్టి రావచ్చు. చంద్ర మండలానికి అంగారక గ్రహాలకి వెళ్లే అంతరిక్ష నౌకలలో అయితే ఒక రోజుకి ఎన్నోసార్లు భూమిని చుట్టి రావచ్చు.

మనిషి సుఖంగా జీవించడానికి ఎన్నో ఆధునిక సౌకర్యములు కనుగొనబడ్డాయి. కమ్యూనికేషన్‌లు, టి.వి.లు కంప్యూటర్స్, మెడికేషన్ చాలా ఇంప్రూవ్ అయినవి. ఆధునిక యంత్రాంగములు వలన జీవన విధానం చాలా మెరుగు పరచబడినది. అయితే వీటి అన్నిటి వల్ల ప్రపంచం అభివృద్ధి చెందిందనుకుంటున్నామే కానీ నిజంగా చూస్తే హడావుడే గాని మనుష్యులలో అభివృద్ధి ఏమీ కనబడుట లేదు. మానవ జాతి యొక్క నైతిక విలువలు నాగరికత పేరుతో అనాగరికతలోకి దిగజారిపోతున్నాయి. మానవుడు సుఖంగా జీవించటానికి కనుగొనబడిన అత్యాధునిక సాధనాలు ఏవీ కూడ మనిషికి సుఖశాంతులను ఇవ్వకపోగా, ధనాపేక్ష, డంబమువంటి దుర్గుణాలు, హెచ్చుయినవి! అశాంతి ప్రబలి పోయింది. అక్రమం విస్తరించింది. మొత్తంగా చెప్పాలంటే అక్రమమే క్రమమైపోయింది. అభివృద్ధి చెందినవి, చెందుతున్నవని చెప్పబడే దేశాలలోకి వెళ్ళి చూస్తే వారి కట్టడాలు ఎంత ఎత్తుకు మేఘాలలోకి దూసుకు వెళ్తున్నాయో వారి నైతిక విలువలు అంత క్రిందకి దిగజారిపోయినట్లుగా కనబడుతుంది. అలాగే ఈనాడు మనుష్యులు ధనార్జనే ధ్యేయంగా కోట్ల కొలది ఆస్తులు సంపాదిస్తున్నారు. ఆస్తులు సంపాదించడానికే తమ బిడ్డలను చదివిస్తున్నారు. ఆనాడు 'కోటి విద్యలు కూటి కొరకే' ఈనాడు? – 'కోట్ల కొరకే కోటి విద్యలు' పోనీ ఇదే అభివృద్ధి అనుకుందాం. ఈ విధమైన అభివృద్ధిలో కనబడుతున్న కుటుంబంలో గాని, వ్యక్తులలో గాని, నిజమైన సంతోష సమాధానాలు మచ్చుకైన కనబడవు. "ఒకడు సర్వలోకమును సంపాదించి వాని ప్రాణమును పోగొట్టుకొనిన వానికి ఏమి ప్రయోజనము" అని యేసు ప్రభువు సెలవిచ్చారు. అదే విధంగా మిద్దెలు, మేడలు, ఆస్తులు, భూములు సంపాదించి సంతోషముగా కడుపార ఆహారము భుజించి, కంటినిండ నిద్రపోలేని జీవితం కూడ వ్యర్థమే. నిజమైన అభివృద్ధి దేవుని ఆశీర్వాదము వలన లభిస్తుంది. మరియు దేవుడు ఒకనికి ధనధాన్యసమృద్ధి ఇచ్చి దానియందు తన భాగము అనుభవించుటకును, అన్న పానములు పుచ్చుకొనుటకును తన కష్టార్జితమందు సంతోషించుటకును, వీలు కలుగజేసిన యెడల అతనికి ఆ స్థితి దేవుని ఆశీర్వాదము వలన కలిగినదనుకొనవలెను. అట్టి వానికి దేవుడు హృదయానందము దయచేసియున్నాడు (ప్రసంగి 5:19). అన్నపానములు పుచ్చుకొనుటకంటెను తన కష్టార్జితము చేత సుఖపడుట కంటెను నరునికి మేలు కరమైనదేదియు లేదు. ఆయన సెలవు లేకుండా భోజనము చేసి సంతోషించుట ఎవరికి సాధ్యము? (ప్రసంగి 2:24-25) కనుక ఆస్తులు సంపాదించుకొనుటలోను, విద్య సంపాదించుకొనుటలోను, పదవులు సంపాదించుకొనుటలోను కనబడే అభివృద్ధి నిజమైన అభివృద్ధి కానే కాదు ఎందుకనగా వీటి వలన ప్రపంచంలో అవినీతి అక్రమము ప్రబలి మానవుడు నైతికంగా దిగజారిపోయి అశాంతిలో జీవిస్తున్నాడు. నిజమైన సుఖశాంతులు ప్రసాదించేదే అభివృద్ధి. ఈ నిజమైన సంతోషం దేవుని వలనే కలుగుతుంది. అదే నిజమైన అభివృద్ధి అదే నిజమైన ప్రగతి. ఇది దేవుని తోడ్పాటు వలన కలుగుతుంది. అందుకే దేవుని వాక్యములో దేవుడు తోడుగా గల జనులు ధన్యులు అని వ్రాయబడి వుంది.

3



# క్రైస్తవులు భయపడతగునా?

రెవ.డా॥ కె.జోసఫ్

**ముఖ్యమైన మర్మములను ప్రశ్నలు బయలుపరుస్తాయి.**

40వ వచనములో యేసు వారిని ఒక ప్రశ్న అడిగాడు. చాలా తరచుగా ఈ ప్రశ్నను మనం చదువు తాము కాని మన మెదడులో దానిని పదిలపరచము. ఈ ప్రశ్నకు జవాబు చెబుతారని ప్రభువు ఆ ప్రశ్న అడుగలేదు. దేవునికి సమస్తము తెలుసును గనుక శిష్యులు ఎదుర్కొం టున్న సమస్య ఏమిటో వారు అర్థం చేసుకోవాలని యేసు వారిని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలోనే ఆ సమస్యకు జవాబు ఉన్నది. ఆ ప్రశ్న మన సమస్యకు మూలం ఏమిటో మన హృదయంలో భద్రం చేసుకొని తరువాతి కాలం అటు వంటి సమస్యలు వచ్చినపుడు మనం ఏవిధంగా ప్రవర్తించాలో తెలుపుతుంది.

ఆయన ప్రశ్న ఏమిటి అంటే వారు అసలు **విశ్వాసము లేకుండా ఎందుకు అంత భయముతో ఉన్నారు**? అన్నది. ప్రభువుతో జీవిస్తు ఆయన క్రియలను నేర్చుకొనే శిష్యులకు ఈ ప్రశ్న గొప్ప ఇబ్బంది కరమైనదే. రాత్రింబగళ్ళు యేసు యొక్క అద్భుతకార్యములు చూచుచూ విశ్వాసములో మునిగిన శిష్యుల వంటివారు మరెవరు ఉండరు. అటు వంటి వారు భయపడటమే ఆశ్చర్యం.

**2. యేసుతో నీవు రాత్రింబవళ్ళు జీవించావా?**

రాత్రింబవళ్ళు దేవుని వాక్యమును ధ్యానించటము యెహోషువ 1:8 ద్వారా చెప్పబడింది. అప్పుడు జయ జీవితం జీవిస్తాము.

యెహోషువ 1:8. ఈ ధర్మశాస్త్ర గ్రంధము నీవు బోధింప తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడినవాటన్నిటిని ధ్యానిం చిన యెడల నీ మార్గమును వర్ధిల్ల చేసుకొని చక్కగా ప్రవర్తిం చెదవు. మార్కు 4:41 వచనము ప్రకారం చూస్తే – ఈ శిష్యులు యేసుప్రభువును నడిపిస్తున్న సభలు ఆయన మాటిమాటికి చేస్తున్న కార్యాల మీద మనసు పెట్టినట్లుగా లేరు. మీరెందుకు విశ్వాసము లేకుండినారు అని ప్రభువు అడిగిన ప్రశ్నను వారు తప్పుగా అర్థం చేసుకున్నారు. ప్రశ్నకు సరియైన జవాబు ఇవ్వకుండా అందుకు బదులుగా వారు బహుగా భయపడ్డారు. ఇంతకుముందు భయపడిన దానికంటే ఎక్కువగా భయపడ్డారు. చెప్పలేనంత ఎక్కువ భయపడ్డారు. ఈ విషయం ప్రభువుకు సంతోషము కలిగిం చునా? ఖచ్చితంగా ఆయనకు కలిగించదు. ఎందు కంటే భయము అనేది విశ్వాసికి వ్యతిరేకము. విశ్వాసము లేకుండ ఎవడును దేవునికి ఇష్టుడుగా ఉండనేరడని హెబ్రి పత్రిక 11:6లో వ్రాయబడినది మనందరికి తెలుసును. సరియైన ప్రతిస్పందన ఏమంటే భయపడినందున పశ్చాత్తాపపడ టమే. మేము తప్పుచేశామని వారు చెప్ప వలసినది. యేసు వారిని ప్రేమిస్తున్నాడు కనుక తుఫాను (అపాయము) ఉన్నచోటికి వారిని పంపించడు కదా! వారు పశ్చాత్తాపపడి మరియొకసారి యేసు ప్రేమ విషయంలో అనుమానం కలిగియుండమని చెప్పవలసినది.

సరియైన విధముగా స్పందించకపోగా వారి భయాన్ని మరి యెక్కువ ఎత్తుకు ఎత్తారు. యేసు ప్రభువుకలిగిన బలమైన అభిషేకము మధ్యలో వారున్నారు. అభిషేకము మధ్యలో ఉండికూడ ఆ అభిషేకములో కొంత అయినా వారు అనుభవించలేదు. ఈవిషయాన్నే వారు గమనించాలని యేసు కోరుతున్నారు. ఆయన మాటలలో ఎంతో శక్తి విడుదలయింది. అభిషేకముతో గాలితో మాట్లడాడు. ఆయన పలుకులు వారు విన్నారు. ఆయనలో నుండి బయలువెళ్ళిన శక్తిని చూచారు. అయినా ఇవేమి భయాన్ని వారికి దూరం చెయ్యలేదు. వారు అమితముగా భయా క్రాంతులయ్యారని బైబిల్ చెబుతున్నది. అమితముగా అంటే ఇంతకుముందెన్నడు భయపడని విధంగా అని అర్థం.

దేవుని వాక్యంలోని ప్రతిమాట శక్తితో నింపబడి ఉంది అని మనకు తెలుసు. ఆ శక్తిని మనం గ్రహించకపోతే

ఉపయోగించుకోవాలనే ఉద్దేశం లేకుంటే మనల్ని కాపాడుటకును స్వస్థపరచుటకు ఆశీర్వదించబడి అభివృద్ధి చెందే ఆశీర్వాదమును పోగొట్టుకుంటాం.

బైబిల్ చెబుతుంది. భయపడవద్దని. నిజానికి భయపడవద్దని ఆజ్ఞాపిస్తుంది. అయితే మనం అలా ఉన్నామా? చాలా విషయాలలో క్రైస్తవులు ఎక్కువ భయపడుతుంటారు. ఆ భయాన్ని బాగా పెంచుకుంటారు. రేపటి గురించి భయపడుతుంటారు. రేపేమి జరుగుతుందో అని అసలు రేపు అనేది వారు చూస్తారో చూడరో అనే సంగతి కూడా తెలియకుండానే రేపటి గురించి భయపడుతుంటారు. ఆయన కొండమీద ప్రసంగములో అనేకసార్లు రేపటిని గూర్చి చింతపడకుడి అని ప్రసంగము చేశాడు. ఈ వాక్యభాగాన్ని క్రైస్తవులు అనేకసార్లు చదువుతుంటారు. అయినా వారు వాక్యమునకు వ్యతిరేకముగా చేస్తుంటారు. ఒక తప్పు పనిని దేవుడు గౌరవిస్తాడా? ఖచ్చితంగా గౌరవించడు. అందువలననే మన ప్రార్థనలకు జవాబు రావటంలేదు.

**విశ్వాస ఆత్మ – పిరికి ఆత్మ :**

కొరింథీయులకు వ్రాసిన రెండవ ఉత్తరంలో పౌలుగారు విశ్వాసము ఆత్మయైయున్నది అన్నాడు.

2కొరింథి 4:13. కృప యెక్కువ మంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు విస్తరింపచేయులాగున సమాప్తమైనవి మీ కొరకై యున్నవి. విశ్వసించితిని గనుక మాటలాడితిని. అదేవిధము ఆయన తిమోతికి వ్రాసిన రెండవ పత్రికలో భయము అనేది ఆత్మ అయి ఉన్నది.

2తిమోతి 1:7. దేవుడు మనకు శక్తియు, ప్రేమయు ఇంద్రియ నిగ్రహములోగల ఆత్మనే ఇచ్చెను గాని పిరికితనము గల ఆత్మను ఇవ్వలేదు. విశ్వాస ఆత్మను మనం దేవుని వాగ్దానాలను వరుసగా పట్టుకొని చూడడం ద్వారా పొందము. విశ్వాసమనునది అనేక సూత్రాలు కలిగిన పద్ధతి ప్రకారము నడిచే చట్టము కాదు. భయము అనేదానికి ఒక పద్ధతి అంటూ ఏమి ఉండదు. పైగా భయపడే వ్యక్తి చాలా బుద్ధిహీనుడు అవుతాడు. ఒకసారి భయానికి చోటిస్తే ఇక మనం చేసే బుద్ధిలేని పనులు మనము మనలోనుండి వస్తాయి.

బైబిలు అల్పవిశ్వాసము, విశ్వాసము. అసలు విశ్వాసము లేని స్థితి గురించి మాట్లాడుతున్నాడు. కాబట్టి విశ్వాసానికి కొలబద్ధలున్నాయి. అదేవిధంగా భయానికి కూడా ఉన్నాయి. యేసుప్రభువు నిద్రలేచిన తర్వాతనే శిష్యులు మరీ భయపడ్డారు. మిక్కిలి భయపడిరి అనే మాటలలో ఎంతో భయపడ్డారు అని అర్థము. అప్పుడు కొంచెం భయము తర్వాత ఆకస్మికముగా కలిగిన భయంలో వారున్నారు. ఇది భయము విషయములో కలిగితే విశ్వాసంవిషయములో కూడా అంతే జరుగుతుంది. కాబట్టి భయాన్ని కనుగొనటం మనం నేర్చుకొని ఉండాలి. విశ్వాసమును గురించిన సందర్భాలను మనకు చెప్పేవాళ్ళు చాలామంది ఉంటారు. కాని వారు విశ్వాసములో నడుచుటలేదు. నిజం చెప్పాలంటే వారి జీవితము భయముతో జల్లించబడు తుంది. ఒణుకుచున్న వారి గొంతులోను వారి కండ్లలోను చూడవచ్చును వారు విశ్వసిస్తున్నామని చెప్పే దానికి చేసేదానికి వ్యతిరేకముగా ఉంటారు.

భయాన్ని వెంబడించవద్దు అది చెడ్డ స్థలానికి తీసుకొనిపోతుంది. అది దేవుని వలన కలిగినది కాదు. సాతాను వలన కలిగినది అంటే అది ఓ మనిషిని నాశనములోనికి నడుపుతుంటుంది. కొన్నిసార్లు మనుష్యులు డాక్టర్ల దగ్గరికి వెళ్ళరు. ఎందుకంటే దేవుడు మనుష్యులను నమ్మవద్దన్నాడు అని అంటారు కాని అక్కడ యదార్థత ఏమిటంటే డాక్టరు ఆపరేషన్ చేస్తారేమోనని. ఇంకా ఏదైనా భయం కలిసి వస్తుందని వెళ్ళరు. ఆవిధముగా ఉండరాదు. దేవుడు వైద్యుని దగ్గరకు నిన్ను వెళ్ళవద్దని చెబితే మంచిదే. దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడు అని గట్టిగా నమ్ము. విశ్వాసము అనునది ఆత్మీయమై అది హృదయానికి సంబంధించినది. కనుక నీవు దానిని గట్టిగా అనుసరించాలి. చక్కని మార్గములో మాట్లాడడం విశ్వాసము కాదు. విశ్వాసము హృదయమునకు సంబంధించినది. అది అభివృద్ధి చెందాలి. వాక్యమును ఎల్లప్పుడు ధ్యానిస్తూనే ఉండాలి.

మన కోరికను బట్టి కాని అవసరతను బట్టి కాని కాక, విశ్వాసము వినుట వలన వస్తుంది. వినుట క్రీస్తును గూర్చిన మాట ద్వారా వస్తుంది (రోమా 10:17) క్రీస్తు అనగా అభిషేకించబడిన వాడు. అభిషేకించబడడమంటే శక్తి పొందుటయై యున్నది. విశ్వాసమంటే శక్తి గల దేవుని మాట. లేక అభిషక్తుని మాట ద్వారా కలుగుతుంది. వాక్యము అంటే గ్రీకు భాషలో రీమా. మన బైబిలు ఉపదేశకుని ద్వారా పరిశుద్ధాత్ముడు బయలుపరచిన వాక్కు నీ ఆత్మలో నీకు

ఉపదేశము కలుగుకపోతే (విశ్వాసము అనునది హృదయము నకు చెందినదని జ్ఞప్తికి ఉంచబడింది) వాక్యమును గూర్చినది అంటే నీకు ఇంకా నీకు అధికారము ఇవ్వబడలేదన్నమాట. అది నీకు ఇక కలుగదు అని భావన కాదు. వాక్యమును చదువుతూ ధ్యానిస్తూ దాని గూర్చి పెద్దగా మాట్లాడుతూ అది నీకే సంభవిస్తున్నట్లుగా భావిస్తూ పరిశుద్ధాత్ముడు నీకు ఉపదేశిస్తూ (దిరెహ్మా) నీ ఆత్మలో అది బయలుపరుస్తాడు. అప్పుడు నీవు దాని ఆత్మీయ వాగ్దానము పొంది పర్వతము లతో మాట్లాడగలవు. దేవుని వాగ్దానములన్నీ ఔనన్నట్లుగానే (1కొరింథి 1:20) ప్రతి విశ్వాసికి ఉన్నవి. కాబట్టి యోహాను 8:31,32 యేసు చెప్పిన విధముగా కొనసాగండి. ఎంతకాలం పడుతుంది. నీవు అభిషేకించబడుటకు ఎంతకాలము ధ్యానిం చాలని నీవు తీర్మానము చేసుకున్నావు? అది నీ నిర్ధారణ. అది మనమీదకు రావాలని దేవుడు ముందుగానే అభిషేకించి వాగ్దానము చేసియున్నాడు. నీ వైపుననే ఉన్నది. సమస్యలను పరిష్కరించువాడు అని జ్ఞప్తి గలిగియుండాలి. తన మాటలు ఆత్మ అని–అవి పలికినందువలన పరిస్థితులను మార్చగలదు.

యోహాను 6:63. **– ఆత్మయే జీవింపచేయుచున్నది. శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి.**

యేసు మాటలు దేవుని మాటలు వాటి పని నెరవేర్చ కుండా అవి వెళ్ళిపోవు. ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రము గతించవు. మత్తయి 24:35. కాబట్టి యేసుమాటలు సముద్రము మీద తుఫానును ఆపివేయగలవని యేసుకు తెలియును. నీ మాటలు నీవు చెప్పిన పని నెరవేర్చాలంటే దేవుడు చెప్పినది అని ప్రార్థించు. బైబిలు అంతా దేవుడు పలికిన మాటలై యున్నవి. బైబిలు చెప్పిన విధముగా నీవు పలికితే యేసు ప్రభువు తుఫానును ఆపుటకు ఏమి చేశాడో అదే నువ్వు చేస్తున్నావన్నమాట. యేసుప్రభువు యోహాను 21:19 నన్ను వెంబడించుము అన్నాడు. ఇప్పటి నీ పరిస్థితులకు తగిన వాక్యమును ఎన్ను కొని నీ హృదయములో నిలబడేంతవరకు ధ్యానించు. వాగ్దాన ములు నీలో నెరవేరుచున్నవని నిన్ను ఒప్పింపచేయునది వాక్యధ్యానమే. ఇది వాగ్దానమని మరచిపోవద్దు. దేవుడు అబద్ధమాడడు.

ఈ భూమి మీద మనకు కేటాయించబడిన సమయంలో మనం జీవించినంత కాలములో ఆయన మనకొరకు చూపించిన పద్ధతులనే మనం చేసి దేవుని సంతోషపరచాలనే మన కోరికను బట్టి పరలోకములో మనకు బహుమానములు ఏర్పరచబడినవని జ్ఞప్తికి యుంచుకొనుము. నేను విశ్వాసంలో వాక్యమును గురించి నెరవేర్పుపొందకముందే దేవుని రాకడ జరిగితే హల్లెలూయా! దేవుని స్తుతించుడి. పెండ్లి కుమార్తె వివాహ వధువునకు దేవుని కృపవలన విడుదలపొంది నందువలన దేవుని స్తుతించెదను. మన కివ్వబడిన ప్రతి నిమిషము దేవునియందు విశ్వాసము వృద్ధిచేసికొనుటకై ధ్యానములో ఉండుదము గాక. అవే మన బహుమానములకు మూలము. ఒకవేళ దేవుడు తన రాకడ విషయము ఆలస్యము చేస్తే దేవుని శక్తి సహయము ఆశ్చర్యకార్యములు చేయుటకు సహాయపడుతుంది.

అవసరమైనప్పుడెల్లా మనకాత్మీయ వాగ్దానములు పొందుటకు మన విశ్వాసమును అభివృద్ధి చేసుకొనవల యుననే కొరవ గల తన బిడ్డ యొక్క ఆశ తీర్చుటకు మన తండ్రి ఎల్లప్పుడు సిద్ధముగా ఉన్నాడు. వాగ్దానములు నెర వేర్చుకొనుటకు ఆత్మలో నీవు అత్యున్నతస్థాయిలో ఉండ నవసరములేదు. ఏదైనా ఒక అత్యవసర పరిస్థితి ఏర్పడి వుంటే దేవుని వాక్యము పలికి – పరమందున్న తండ్రి మన స్థితిని చూస్తూ అవసరమైతే మనకు సహాయం చేస్తాడని నమ్మి పూర్తి విశ్రాంతిలో పండుకోవాలి. ప్రారంభములో చిన్న చిన్న సందర్భాలలో విశ్వాసము తర్ఫీదు ప్రారంభిస్తే పెద్ద సమస్యలు వచ్చినపుడు ప్రభువు మనకున్న కొద్ది విశ్వాసము వాక్యములో పరిపక్వత వచ్చేంతవరకు ఆశీర్వదించుతాడు. నీవు నీ విశ్వాస సాధనలో అనాలోచితముగాను లేక అవివేకముగాను పలికితే అది పనిచేయకపోవచ్చు అప్పుడు నీ విశ్వాసము సవాలును ఎదుర్కొని భయము నిన్ను ఆవరించవచ్చును. నిన్ను నీ హృదయమే నడిపించాలి అని గుర్తుంచుకోండి. దేవుని ఆత్మ హృదయంలో నివశిస్తాడు కాని మెదడులోనే పరిశుద్ధాత్ముడు నీకు మార్గదర్శిగాను ఉపాధ్యాయునిగాను పంపించ బడ్డాడు. కనుక నీవు నీ విశ్వాసమును ఎక్కడ ఏ పరిస్థితులలో మాటలాడవలెనో నడిపిస్తాడు. కావున నీవు జాగ్రత్తగా పరిస్థితులను ఎంచుకొంటే అంతే జయకరముగా ఉంటావు. అయితే ప్రయత్నించటానికి భయపడవద్దు. మరియు భయముతో పనిచేయవద్దు. **(ఇంకావుంది)**

**స్త్రీల విభాగము**



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

# ఎస్తేరు

వాక్యంలో స్త్రీల పేరున ఉండే గ్రంథాలు రెండు. ఒకటి రూతు గ్రంథం, రెండు ఎస్తేరు గ్రంథం. రూతు అన్యురాలై యూదుని వివాహం చేసుకుంది. ఎస్తేరు యూదురాలై అన్యుని వివాహం చేసుకొంది. రూతు మన రక్షకుడైన యేసుక్రీస్తు వంశాంకురానికి జన్మనిచ్చింది. ఎస్తేరు మన రక్షకుని యూదా జాతినే నిలబెట్టింది. ఎస్తేరు పారశీక రాజైన అహష్వేరోషుకు భార్య కావడం ఒక విచిత్రమైన విషయం! ఎందుకంటే ఆమె ఒక అనాథ! యూదురాలు! ఆమెకు తల్లిదండ్రులు లేనందున తన పెదనాన్న కొడుకు మొర్దెకై ఆమెను పెంచుకున్నాడు. కన్న కూతురు కంటె ఎక్కువగా ఆమెను ప్రేమించాడు. ఎస్తేరు అతని మాటకు ఎపుడూ లోబడుతూ ఉండేది.

రాణియైన 'వష్తి' రాజాజ్ఞకు లోబడనందున ఆమెను రాణిగా బహిష్కరించి వష్తికి బదులుగా ఒక యోగ్యురాలిని రాణిని చేయాలని నిర్ణయం జరిగింది. ఆ సందర్భంలోనే సౌందర్యవంతురాలైన కన్యలను అంతఃపురంలో సమకూర్చారు. అప్పుడే యూదుడైన మొర్దెకై పెంచుకొన్న "హదస్సా" అనే ఎస్తేరును కూడా ఆమె సౌందర్యాన్ని బట్టి రాజనగరికి తీసుకొని వచ్చారు. అందరిని స్త్రీల కాపరి "హేగే" కు అప్పగించారు. అందరిలో ఎస్తేరు వినయ విధేయతలు, మంచితనం హేగేను బాగా ఆకర్షించాయి. అందుకే ఆమె మీద అందరికంటే ఎక్కువ దయను చూపించాడు. ఆమె కొరకు పరిమళ వస్తువులు, సహాయానికి ఏడుగురు చెలికత్తెలను త్వరగా ఏర్పరచి అంతఃపురంలో అతిశ్రేష్టమైన స్థలంలో ఆమెను ఉంచాడు. ఒక్కొక్కరికి పరిమళక్రియలు సంపూర్ణం అయినపుడు ఒక్కొక్కరినీ రాజు దగ్గరకు పంపిస్తారు. ఆ సమయంలో ఎవరికి ఏం ఆభరణాలు కావాలని కోరుతారో అవన్ని వారికి అలంకరించి రాజు దగ్గరకు పంపిస్తారు. ఎస్తేరు తన సమయం వచ్చినపుడు 'హెగే' అలంకరించినవి తప్ప మరియే ఆభరణమూ కోరలేదు. తనకు వచ్చిన ఈ గొప్ప తరుణం కొరకు ఆమె అతిశయింపక వినయంతో ఆమెకు ఇచ్చిన దానితోనే సంతృప్తిపడింది.

కన్యలందరిలోనూ ఎస్తేరును చూచిన వారందరికి ఆమె మీద దయ పుట్టింది. స్త్రీలందరికంటే రాజు ఎస్తేరును ఎక్కువ ప్రేమించాడు. ఆమె అతని వలన దయాదాక్షిణ్యాలు పొందింది. అతడు రాజ్య కిరీటము ఆమె తలమీద ఉంచి ఆమెను వష్తికి బదులు రాణిగా నియమించాడు. (2:17)

రాజాస్థానంలో అధిపతులందరిలో 'హామాను' అధికుడు, అతని స్థానం రాజాసనం దగ్గరే! రాజాజ్ఞానుసారం రాజ సేవకులందరు మోకాళ్ళూని హామానుకు నమస్కరించాలి. అందరూ అదేవిధంగా చేస్తున్నారు. కాని మొర్దెకై మాత్రం వంగకయు, నమస్కరింపకయు ఉండడం చూచి హామాను కోపంతో ఊగిపోయాడు. మొర్దెకై ప్రాణం మాత్రం తీయడం తనకు చాలా చిన్న విషయం అనుకున్నాడు. అందుకే యూదా జాతినే సంహరింపాలని కుట్రపన్నాడు. రాజుతో మాట్లాడి దాని కొరకు తేదీ నిర్ణయించి, వ్రాత గాంగ్ర చేత తాకీదులు కూడా వ్రాయించి రాజు ఉంగరంతో ముద్ర కూడా వేయించేశాడు.

విషయం మొర్దెకై వరకు వెళ్ళనే వెళ్ళింది. తన బట్టలు చింపుకొని, బూడిద పూసుకొని పట్టణం మధ్యలో పెద్ద శోకంతో రోధించి రాజు గుమ్మం దగ్గరకు వచ్చాడు. గోనెపట్ట కట్టుకొన్నవాడు రాజు గుమ్మంలో ప్రవేశింప కూడదు. అందుకే వెంటనే వేరే వస్త్రాలు పనికత్తెలతో అతనికి పంపింది ఎస్తేరు. మొర్దెకై వాటిని తీసుకోలేదు. కాని తాను ఎందుకు ఆ విధంగా గోనెపట్ట కట్టుకొని ప్రలాపిస్తున్నాడో వివరించి ఎస్తేరుకు

విషయం చెప్పమన్నాడు. అంతేకాదు రాజు దగ్గరకు వెళ్ళి యుదాజాతి రక్షణకు వేడుకోవాలని కూడా సూచించాడు. అయితే పిలువ కుండా రాజు దగ్గరకు ఎవరైనా వెళ్తే వాళ్ళు సంహరించ బడతారనే కఠినమైన ఆజ్ఞ మొర్దెకైకి జ్ఞాపకం చేసింది ఎస్తేరు.

"రాజ నగరులో ఉన్నంత మాత్రం చేత యూదులందరిలో నీవు తప్పించుకొంటావని తలుస్తున్నావేమో! ఈ సమయంలో నీవేమీ మాట్లాడక మౌనంగా ఉంటే వేరే దిక్కునుండి యూదులకు సహాయం దొరుకుతుంది కాని నీవు నీ ఇంటి వారు నశిస్తారు. ఈ సమయం కొరకే నీవు రాజ్యానికి రాణిగా వచ్చావేమో ఆలోచించుకో! అని మొర్దెకై ఆమెను హెచ్చరించాడు. ఈ మాటలు నిజంగానే ఎస్తేరును ఆలోచింపచేశాయి. ఎస్తేరు మొర్దెకై మాటకు ఎప్పుడూ ఎదురు చెప్పలేదు. రాజనగరికి వచ్చినా అతనికి లోబడుతూనే ఉంది. అయినా ఇది ప్రాణ సంకటమైన సమస్య. ప్రాణానికి తెగించి, మొర్దెకైకి లోబడి, యూదాజాతి ప్రాణరక్షణకై ధైర్యం చేసి రాజు దగ్గరకు వెళ్ళడానికే నిర్ణయించుకుంది.


యూదులందరిని అన్నపానములు చేయకుండా మూడు దినాలు సమజమందిరంలో కూడుకొని ఉపవాసము లుండాలని చెప్పింది. తాను తన పనికత్తెలు కూడా ఉపవాసం ఉంటామని చెప్పింది. న్యాయానికి వ్యతిరేకంగా ఉన్నా కూడా రాజు దగ్గరకు వెళ్తానంది. "నేను నశించిన నశించెదను" (4:16) అని తన నిశ్చయతను ప్రకటించింది.

ఈ మాటలు ఆమె ధృఢ నిశ్చయం మాత్రమే కాక ఆమె ధైర్యమూ తన జనులపై ఆమెకు గల ప్రేమాభిమానాలు, తనను పెంచి పోషించి రాజనగరివరకు నడిపించిన మొర్దెకై యెడల విధేయతా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"ఎస్తేరు చెప్పినట్టే యూదులందరు ఉపవాసం ఉండి సమాజ మందిరంలో చేరారు. తాను, తన పనికత్తెలు కూడా మూడు దినాలు ఉపవాసం ఉండిన తరువాత రాజు దగ్గరకు వెళ్ళడం న్యాయ వ్యతిరేకమైనా, రాజాభరణాలు ధరించుకొని రాజసన్నిధికి వెళ్ళిపోయింది. పిలువకుండానే వచ్చి ఆవరణములో నిలువబడిన ఎస్తేరు రాణిని చూడగానే రాజుకు ఆమెయందు దయపుట్టిందే గాని కోపం రాలేదు. తన చేతిలో ఉన్న బంగారు దండాన్ని ఆమె వైపు చాపాడు. ఆమె వచ్చి దాని కొన ముట్టింది. ప్రాణగండం గడిచి పోయినట్టే! "రాణివైన ఎస్తేరూ! నీకేం కావాలి? రాజ్యంలో సగం ఆస్తి అయినా నీకిస్తాను" అని కూడా రాజు అన్నాడు. ఎస్తేరు వెంటనే తన మనవి రాజు ముందు పెట్టలేదు గాని ముందుగా తాను సిద్ధం చేసే విందుకు రాజును, హామానును రావాలని కోరింది. రాజు వెంటనే అంగీక రించాడు. హామానును త్వరగా రావాలని కోరాడు కూడా!

విందు సమయంలో రాజు మళ్ళీ ఎస్తేరును అడిగాడు. 'రాణీ, నీ విజ్ఞాపన ఏమిటి? అది తప్పక నీకిస్తాను. రాజ్యంలో సగం అడిగినా ఇస్తాను' చెప్పమన్నాడు. కాని ఎస్తేరు ఈసారికూడా తొందరపడలేదు. హామానుతో కలిసి రేపటి విందుకు కూడా రావాలని కోరింది. రాజు ఒప్పుకున్నాడు. హామాను సంతోషానికి అంతేలేదు. రాజుతో కలిసి విందుకు తనను మాత్రమే పిలిచిందనే అతిశయం అధికమై మనోల్లాసము గలవాడై బయటకు వచ్చాడు. అక్కడ అందరూ అతనికి నమస్కరించారు. గాని మొర్దెకై వంగకయు నమస్కరింపకయు ఉండడం అతనికి చాలా కోపం తెప్పించింది. ఇంటికివెళ్ళి అతని భార్యతోను, స్నేహితుల తోను విషయం చెప్పినపుడు మొర్దెకైమీద పగ తీర్చుకోవ డానికి ఒక గొప్ప సలహా చెప్పారు. వారి సలహాతో మొర్దెకై కొరకు ఏబది మూరల ఉరికొయ్య ఒకటి సిద్ధం చేశాడు. మరునాడు రాజుతో కూడా రాణి దగ్గరకు విందుకు హాజరయ్యాడు. అతనికి తప్ప మరెవరికి రాజుతో కూడా విందుకు ఆహ్వానం లేదనే అహంతో ధైర్యంగా విందు ఆరగిస్తున్నాడు. అప్పుడే రాజు రాణిని మళ్ళీ అడిగాడు తన కోరికను తెలుపమని. రాణి తన మనవి వినిపించింది. తన జనులను సంహరించి, నశింపజేయడానికి జరిగిన నిర్ణయం గూర్చి వివరించి తన జనుల ప్రాణరక్షణ కొరకు రాజును వినయంగా వేడుకుంది. ఈపని చేయడానికి నిర్ణయించిన వాడెవడు? వాడేడి? అని అడిగినపుడు. ఎస్తేరు చాలా ధైర్యంగా మా విరోధి, పగవాడు, దుష్టుడైన ఈ హామానే అని ఆ హామాను ఎదురుగానే రాజుకు చెప్పింది. రాజు మహోద్రేకముతో విందును విడిచి వనములోకి వెళ్ళాడు. గర్విష్టుడైన హామాను కంగారుతో రాణికి విన్నవించు

**...మిగతా 21వ పేజిలో**



# ఏడు సంఘాలు

బ్రదర్ కె.సామ్రాట్

## లవొదికయ సంఘము

**(నులివెచ్చని సంఘము. ప్రకటన 3:14-22)**

అయితే నిజమైన ఆరాధన లేదు. యాకోబు 5:1-5లో చెప్పబడినట్లు ప్రభువు వారిని చూచినపుడు దరిద్రులుగానే యున్నారు. మనలో కూడా సామాన్యంగా డబ్బున్నవాడు ఆధ్యాత్మికంగా బాగున్నవాడని అంచనా వేస్తారు. ఒక పేదవాడ్ని చూసి అమ్మో! పాపం వాడు చూడు, ఎంత కష్టజీవనం చేస్తున్నాడో, వాడికి ఎలాంటి రోగం వచ్చిందో అనుకుంటుంటాం. డబ్బున్న వాళ్ళంతా మంచోళ్ళైనట్లు, డబ్బులేని వాళ్ళంతా చెడ్డోళ్ళని తలంచటం పొరపాటు. లవొదికయకు ఏమి తక్కువలేదు. ఇది ఆత్మవంచన తప్ప మరొకటి కాదు. మా సంఘాన్ని దేవుడు ఆశీర్వదించాడు. చాలా చందా వస్తుందని అనటం వింటుంటాం. అయితే ఆ ఆశీర్వాదం చక్కని రీతిలో వాడుకోకపోతే ఎంతోనష్టం గనుక సంఘాలకు దేవుడిచ్చిన సౌభాగ్యం దౌర్భాగ్యం కాకుండా చూచుకోవాలి.

**రెండవది:** గ్రుడ్డితనం వీరికి కళ్ళున్నాయి గాని అవి దేవుని వాక్యాన్ని చూడకుండునట్లు ఆ యుగ సంబంధమైన దేవత వారి మనోనేత్రాలకు గ్రుడ్డితనం కలుగచేసింది (2కొరింథీ. 4:4) అందుకే ఆత్మీయ దృష్టిలేదు. సత్యాన్ని గ్రహించలేని గ్రుడ్డితనం సరియైన బ్రతుకులేని గ్రుడ్డితనం వీరికి దాపురించింది.

**మూడవది:** దిగంబరత్వం. ఈ సంఘస్తులకు సమస్త అలంకార వస్త్రాలున్నాయి. లవొదికయ వెలగల నేత వస్త్రాలకు ప్రసిద్ధి. విశ్వాసులేమో బట్టలు కట్టుకున్నాం అంటుంటే ప్రభువేమో మీరు దిగంబరులు అంటున్నాడు. అహంభావముతో అవినీతితో వారి కళ్ళు మూసుకుపోయాయి. వారి కనుల నుండి పొరలు రాలలేదు. వారి వస్త్రాలు డాగులు బట్టబయలుగా కన్పించటం కాదు. అసలు వస్త్రాలే లేవు. ఉన్నాయి అనుకుంటూ సాగిపోతున్నారు. గనుక ధనవంతురాలు కాదు గ్రుడ్డితనంతో ఉంది. చివరకు బట్టలు కూడా లేని దిగంబరులు.

### హెచ్చరిక :

"నీవు ధనవృద్ధి చేసికొనుట్లు అగ్నిలో పుటము వేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించు కొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధిచెప్పుచున్నాను" (18వ). ఈ మూడు వస్తువులు కొనుక్కోమని చెప్పుచున్నాడు.

ఒకటి అగ్నిలో పుటము వేయబడిన బంగారము. పుటము వేయబడిన బంగారము దేవుని వాక్యమే. సంఘం దేవుని వాక్యప్రకారం నడవవలసిందేగాని మానవ కల్పితమైన ఆచారాలకు తావివ్వకూడదు. "బంగారుకంటెను విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినవి. తేనె కంటెను జుంటి తేనెధారలకంటెను మధురమైనవి. వాటి వలన నీ సేవకుడు హెచ్చరింక నొందును. వాటిని గైకొనుట వలన గొప్ప లాభము కలుగును" (కీర్తనలు 19:10-11). ప్రభువు మాటలు అగ్నిలో పుటము వేయబడిన బంగారం వంటివి. సంఘాలు వాక్యాన్ని ప్రకటించాలి. వాక్యమును బోధించటం ద్వారా, మనము ఈ లోకంలో క్రీస్తుసంఘ నిర్మాతలుగా సేవను కొనసాగించగలం. యిప్పుడే బంగారాన్ని (వాక్యాన్ని) కొనుక్కోకపోతే చదవకపోతే, హృదయంలో భద్రపరచు

కోకపోతే ఎంతో నష్టం. అగ్నిలో పుటము వేయబడిన బంగారమనే దేవుని వాక్యాన్ని కొనుక్కొన్న ఒకని ఉదంతం మీకు జ్ఞాపకం చేయ కోరుచున్నాను. మెక్‌ఫెర్సన్ అనే అతనికి ప్రేలుడు వల్ల రెండు కళ్ళు పోయినాయి. కాళ్ళు మోకాళ్ళ వరకు తీసేశారు. చేతులు మొండెం వరకు తీసేశారు. అంధుడైన అంగవికలుడైన మెక్‌పెర్సన్‌కి వాక్యం చదవాలని ఆశ పుట్టింది. గ్రుడ్డివాళ్ళు చదువుకోవాలంటే బ్రెయిలీ లిపి ఉంది. కాని వాళ్ళకు చేతులు ఉండాలి. చేతులు లేకపోతే కనీసం కాళ్లైనా ఉండాలి. కొందరు కాళ్ళతో నేర్చుకున్నవారు అక్కడ కూడా ఉన్నారు. కాని ఈయనకు కాళ్ళు, చేతులు లేవు. అయితే మెక్‌ఫెర్సన్ నాలుకతో బ్రెయిలీ లిపి నేర్చు కున్నాడు. ఎంత సాహసమో గమనించండి. చివరకు అతను మరణించక ముందు బైబిలు గ్రంథాన్ని ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు నాలుగుసార్లు నాలుకతో తడుము కుంటూ పూర్తి చేశాడట. బ్రెయిలీ లిపి మొనదేరి గట్టి అట్ట మీద ఉంటుంది. చాలా సార్లు అతని నాలుక పుండుపడి రక్తం కారుతుంటే, నాలుక బాగయ్యే వరకు ఆగి, తగ్గిన తరువాత మరలా ప్రారంభించే వాడట. ఇదెంత సాహసముతో కూడిన పనో గమనించారా? అవయవాలు అన్నీ సరిగా ఉండి, కళ్ళుండి, కాళ్ళుండి, చేతులుండి బైబిలును పూర్తిగా చదవని వారిని ఏమనాలో మీరే చెప్పండి. అగ్నిలో పుటము వేయబడిన బంగారం అనే దేవుని పరిశుద్ధ వాక్యం ఇప్పుడే మన హృదయాల్లో ఉండేటట్లు వాక్యాన్ని దేవుని యొద్ద కొనుక్కోవాలి. వాక్యం చదువుతున్నారా? మీ యింట్లో వాక్యం ఉందా? మీరు అనుదినం దేవుని వాక్యాన్ని చదివే వారేనా? లేక లవొదికయ వారిలా మనకెందుకు ధనముందిగా అని అనుకుంటు న్నారా? జాగ్రత్త. నేడే కొనుక్కోండి. ప్రకటన 10:8-10 వచనాల్లో యోహానుతో ఒక దూత యిలా చెప్పాడు "నీ నోటికి తేనెవలె మధురముగా ఉండును" అని. ఆ పుస్తకం దేవుని వాక్యమే. అది తినాలన్నది దేవుని ఉద్దేశ్యం. తినడం అంటే జీర్ణం చేసుకోవడం లేక అర్థాన్ని గ్రహించటం అని అర్థం. యెహెజ్కేలు భక్తుడు తిన్నాడు (2:8, 3:10) యిర్మీయా తిన్నాడు (15:16) శాశ్వతమైన ఆదరణకు శక్తికి ఆధారం దేవుని వాక్యం. కావున ఈ బంగారాన్ని కొనుక్కోవాలి. ఈ బంగారమే మనలను మోక్షానికి నడిపించేది. మనం బజారుకు పోయే ముందు ఏమి కొనలా ఏవి యింటిలో అవసరమో తెలుసుకుంటాము. కనిపించిన ప్రతిదాన్నీ కొనము. అలాగే వాక్యాన్ని కొనాలన్నది దేవుని అభీష్టం.

రెండవది వారి కన్నులకు కాటుకను కొనమని ప్రభువు చెప్పుచున్నాడు. లవొదికయ సంఘస్తులు మందులు వ్యాపారస్తులు. ఆ రోజుల్లో కంటి జబ్బు కలిగినప్పుడు కాటుకను మందుగా వాడేవారు. అంతేకాక అక్కడ ఒక మంచి మెడికల్ కాలేజి ఉండేదట. వారు రీసెర్చి చేసి కంటిజబ్బుకు పౌడర్ (కాటుక) కనుగొన్నారు. వారి గొప్పదనానికి, గర్వానికి ఇదో కారణం. కళ్ళు బాగా కనిపించకపోతే లవొదికయ పంపండి అనేవారు. డెల్టా ప్రాంతంలో కామెర్లు వ్యాధి వస్తే 'వెల్ల' గ్రామం మందు వాడరా? అని అడగటం పరిపాటి. కావున దేవుని పిల్లలకి గ్రుడ్డితనం రాకుండా చూసుకోవాలి. ఒకవేళ వస్తే వారు పరిశుద్ధాత్ముడనే కాటుక కొనుక్కోవాలి. ప్రభువా నా కళ్ళు ముట్టుకొమని ప్రార్థించాలి. "నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము" (కీర్తనలు 119:18) అని దావీదుతో కలిసి చెప్పాలి. కంటికి కాటుక వుంటే జ్ఞానం కలుగుతుంది. దేహమంతయు వెలుగుమయమై వుంటుంది. ఆయన ప్రకాశత, అంధకారంలో నుంచి చీకటి మబ్బుల నుంచి విడిపించి వెలుగు ప్రసాదించటానికి వేచి వుంది. పరిశుద్ధాత్మ దేవుడు మనకు కారు చీకట్లో కాంతిరేఖ. **(సశేషం)**

**ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

# దేవుడు - సిరి

భూమిమీద మీ కొరకు ధనము కూర్చుకొనవద్దు అని ప్రభువు అన్నాడు. ప్రస్తుత తెలుగు తర్జుమాలో భూమిమీద మీకోసం ఆస్తి కూడబెట్టుకోకండి అని ఉన్నది. మనం తినగా, వాడుకొనిన తరువాత ఇంకా మిగిలినది మన ఆధీనంలో ఉన్నదంతా మన ఆస్తి. ఇది ఇప్పుడు మన అవసరాలు తీర్చేది మనకున్నా కూడా ఇంకా డబ్బు కొరకు ఎందుకు కష్టపడుతున్నాము? రేపటి కొరకు. రేపు మనకు కీడు అనారోగ్యము మొదలైన విషయాలు ఎదుర్కోవాలంటే మన చేతిలో కొంత డబ్బు ఉంటే అది, ఆ డబ్బే మనకు ధైర్యం. ఆ ధైర్యం కొరకు మనం ఆస్థిని కూర్చుకుంటాము. మనకు కలిగివున్నది మనము ఈ లోకంలో జనులు పడుతున్న ఇరుకులు ఇబ్బందులను చూసి మనకు అటు వంటివి సంభవించకూడదని, ఒకవేళ సంభవిస్తే మనం ఎదుర్కోవడానికి మనకు తోడు నీడ మన ఆస్తి.

నిద్రలేచినది మొదలుకొని పడుకొనేటంతవరకు ఈ డబ్బు సంపాదనలోనే మన జీవితం. మన రేపటిని దేవుడు ఆదుకుంటాడు అనే నమ్మకం లేనప్పుడు అంటే దేవునియందు విశ్వాసముంచకుండా ధనమునందు విశ్వాసముంచు తున్నాం. అప్పుడు మన ఆత్మీయ జీవితం ముండ్లపొదలలో విత్తబడిన దేవుని వాక్యంవలె మారింది. మన హృదయంలో దేవుని వాక్యం తోటి సమానంగా ధనమును గూర్చిన ఆలోచనలు పెరుగుతూ ఉంటాయి. మత్తయి 13:22లో జయకరమైన ఆత్మీయ జీవితమంటే ఆత్మ ఫలాలు పంపించగల హృదయం దేవుని వాక్యం వృద్ధిచెందుతూ ఆ ఎదుగుదలతో సమానంగా ధనముచే మోసపోయి ఆ ధనమోసం వలన అణచబడిన చెట్టు పచ్చగా కనబడుతున్నదే గాని ఆత్మీయ ఫలము ఫలించలేక ప్రభువు వలన శపింపబడి ఎండిపోతున్నది.

దేవుని మీద ఉంచవలసిన మన విశ్వాసమును ధనము వైపు త్రిప్పి అవసరతను తీర్చుకోగా మిగిలిన డబ్బును ధనసంపాదనకై వినియోగిస్తున్నాము. ఆవిధంగా మన హృదయాన్ని ప్రభువు మీద నుండి ధనము మీదకు మళ్ళి స్తున్నాము. అందుకే పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యత అని చెప్పి పరలోకంలో ధనమును కూర్చుకోమన్నాడు.

పరలోకంలో ధనం కూర్చుకోవడమంటే ఇక్కడ భూమి మీద ఉన్న బీదలకు పంచివ్వడం. మత్తయి 25:21-25 లోను మరలా ధనవంతుడైన అధికారియైన యవ్వనస్తునితో నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము అని అంటే ఇక్కడ దేవునికి ఇచ్చిన సొమ్ము పరలోకంలో మనకు నివాసములు ఏర్పాటు చెయ్యడం. పరలోకములో మనము నివాసము కట్టుకోవడం కోసం ఈ లోకంలో ఉన్నప్పుడు పరలోకములో ధనం కూర్చు కోవడం అనే విషయం ప్రక్కన పెడితే ఈలోకంలో మనం తిన్నంత తిని అనుభవించినంత అనుభవించి మర ణించిన తర్వాత ఇక్కడ మనం సంపాదించి మిగిలించిన ఆస్తి బ్రతికివున్న మన సంతానంలో ఎంత చిచ్చుపెడు తుందో ఇప్పుడు మనం బ్రతికి ఉన్నాము కాబట్టి మన చుట్టూ జరిగే సంగతులు మనకు బోధిస్తాయి.

నా మరణము తర్వాత నా వారి మంచి చెడు అంతా నీవే చూడు నాయనా! అని దేవునిమీద విశ్వాసముతో యేసయ్య చెప్పిన విధముగా మన ధనమును వెచ్చిస్తే దేవుడు నమ్మదగినవాడు మరిముఖ్యముగా ఈలోకంలో ధనమును కూర్చుకోకుండా దేవుడు చెప్పినవిధంగా వాడితే ఆయన దగ్గర దాచితే మన హృదయము మనము కూర్చిన ధనము మీద ఉంచకుండా (మీ ధనమెక్కడ ఉండును అక్కడనే నీ హృదయముండును మత్తయి 5:21) దేవుని దగ్గర ఉంచితే మనలను శరీరకంగా ఆధ్యాత్మికంగా నెమ్మది శాంతి సమాధానాలతో ఉంచుతుంది.

యేసుప్రభువు మాటలు మన దగ్గర నుండి మన ధనమును తీసుకోవడానికి కాదు గాని మన ధనమును మనతోనే ఖర్చు చేయించి ఆవిధముగా ఆ ధనముతో వచ్చే దీవెనలను మన జీవితంలో ఫలింపజేస్తాడు.

# బైబిలు కథలు - యోసేపు

పిల్లలూ బాగున్నారా? ప్రతిరోజూ బైబిలు చదవటం, ప్రార్థన చేసుకోవడం మరిచిపోవడం లేదుగా. మరి మనం కథలోకి వెళ్దాము.

యోసేపు చెప్పినట్లే బెన్యామీను గోనెలో యోసేపు యొక్క వెండిగిన్నెను పెడతాడు. తెల్లవారినప్పుడు వారు బయలుదేరి కనాను దేశములోని తమ ఇంటికి బయలుదేరతారు. వారు మార్గ మధ్యములో ఉన్నప్పుడు యోసేపు గృహనిర్వాహకుడు వారిని కలుసుకుని వారి గోనెలను వెదకినప్పుడు యోసేపు వెండిగిన్నె బెన్యామీను గోనెలో దొరుకుతుంది. అప్పుడు వారంతా యోసేపు దగ్గరకు తీసుకు రాబడతారు. అప్పుడు యోసేపు 'మీరు చేసిన పని యేమిటి? నాలాంటి ఒక మనుష్యుడు శకునము చూచి తెలుసుకుంటాడని మీకు తెలీదా? అని వారితో అనినప్పుడు వారు. మేము ఏమి చెప్పగలం మేము నిర్దోషులమని ఎలా కనపరచగలం. మా దగ్గర నేరము కనుగొన్నారు కాబట్టి మేమంతా నీకు దాసులం అవుతాము అంటారు. అప్పుడు యోసేపు 'ఎవరి దగ్గర గిన్నె దొరికిందో వాడే నాకు దాసుడుగా వుంటాడు, మీరంతా సమాధానముగా మీ తండ్రి దగ్గరకు వెళ్ళండి' అని చెప్తాడు. అప్పుడు యూదా యోసేపు దగ్గరకు వచ్చి 'ఏలినవాడా, ఒక మాట ఈ దాసుని చెప్పుకొననిమ్ము, దయచేసి కోపగించుకోకండి, వీని అన్న అంటే మా తండ్రికి చాలా ప్రేమ. అయితే అతను చనిపోయాడు. వాని సహోదరుడైన ఈ చిన్నవాడంటే మా తండ్రికి ఎంతో ప్రేమ. ఇప్పుడు మేము తండ్రి దగ్గరకు వెళ్ళినప్పుడు ఈ చిన్నవాడు మాతో లేకపోవడం చూస్తే మా తండ్రి నిశ్చయముగా చనిపోతాడు' అని చెప్తాడు.




అప్పుడు యోసేపుకు దుఃఖము పొర్లుకొని వచ్చి, 'నా దగ్గర నుండి అందరూ వెళ్ళిపొండి అని చెప్పి పెద్దగా ఏడుస్తాడు. తర్వాత తన సహోదరులందరిని దగ్గరకు పిలిచి వారికి తన్ను తాను తెలియజేసుకొని 'నేను యోసేపును, ఐగుప్తునకు వెళ్ళుటకు మీరు అమ్మివేసిన యోసేపును నేనే. అయినను మీరు నన్ను అమ్మివేసినందుకు ఏమి దుఃఖ పడకుడి. పశ్చాత్తాపపడవద్దు. మనల్ని అందరిని రక్షించ టానికి నన్ను ముందుగా ఐగుప్తుకు పంపించాడు. రెండు సంవత్సరాల నుండి కరువు దేశములో ఉంది. ఇంకా అయిదు సంవత్సరాలు కరువు వుంటుంది. మనల్ని కాపాడి సజీవముగా ఉంచుటకు మీకు ముందుగా నన్ను ఇక్కడికి పంపించాడు. కాబట్టి దేవుడే తప్ప మీరు నన్ను ఇక్కడికి పంప లేదు. ఆయన నన్ను ఐగుప్తు దేశము మీద ఏలికగా నియమించాడు. మీరు త్వరగా నా తండ్రి యొద్దకు వెళ్ళి నీ కుమారుడైన యోసేపు నిన్ను వెంటబెట్టుకొని ఐగుప్తు దేశమునకు తీసుకురమ్మన్నాడని చెప్పండి' అని చెప్పి తండ్రిని తీసుకురావడానికి ఐగుప్తు దేశము నుండి బండ్లు పంపిస్తాడు.

వారు కనాను దేశములోని తమ తండ్రియైన యాకోబు నొద్దకు వచ్చి యోసేపు బ్రతికే వున్నాడని చెప్తాడు. అయితే యాకోబు వారి మాటలు నమ్మడు. అప్పుడు వారు యోసేపు పంపించిన బండ్లు చూపించినప్పుడు యాకోబు ఎంతో సంతోషించి 'నా కుమారుడైన యోసేపు బ్రతికేవున్నాడు, ఇంక చాలు, నేను చావక ముందే వెళ్ళి అతన్ని చూస్తాను' అని చెప్పి తన కుమారులను, వారి భార్యలను, పిల్లలను, తన

పరివారమంతటిని తీసుకుని యోసేపు తన కొరకు పంపించిన బండ్లు ఎక్కి ఐగుప్తు దేశము బయలుదేరతాడు.

గోషెనుకు దారి చూపుటకు యోసేపునొద్దకు తనకు ముందుగా యూదాను పంపిస్తాడు యాకోబు. అప్పుడు యోసేపు తన తండ్రిని ఎదుర్కొనుటకు గోషెను దేశము వెళ్ళి అతనికి కనబడతాడు. అప్పుడు యాకోబు యోసేపు మెడ మీద పడి ఎంతో ఏడుస్తాడు. అప్పుడు యోసేపు యాకోబును ఫరో దగ్గరకు తీసుకువెళ్తాడు. అప్పుడు ఫరో యాకోబుతో నీకు ఎన్ని సంవత్సరములు అని అడిగినప్పుడు యాకోబు ఫరోతో నేను యాత్ర చేసిన సంవత్సరములు నూట ముప్పది అని చెప్పి ఫరోను దీవించి వెళ్తాడు. యాకోబు కుటుంబము మొత్తం గోషెను దేశములోని రామసేసు అను మంచి ప్రదేశములో నివసిస్తారు.

ఒకరోజు ఇదిగో నీ తండ్రియైన యాకోబు కాయిలాగా పడివున్నాడని యోసేపు చెప్తారు. అప్పుడు యోసేపు తన ఇద్దరు కుమారుడైన మనష్షే, ఎఫ్రాయీములను తీసుకుని తండ్రి దగ్గరకు వస్తాడు. యోసేపు తన కుడిచేత మనష్షేని, ఎడమచేత ఎఫ్రాయీమును పట్టుకొని ఉంటాడు. అప్పుడు యాకోబు వారి దీవించటానికి తన కుడిచేతిని ఎఫ్రాయీము మీద, తన కుడిచేతిని మనష్షే మీద పెట్టినప్పుడు యోసేపు తండ్రితో మనష్షే పెద్దకుమారుడు కాబట్టి కుడిచేతిని మనష్షే మీద పెట్టమని చెప్పినప్పుడు యాకోబు ఒప్పుకోకుండా ఎఫ్రాయీము తన సహోదరుడి కంటే గొప్పవాడవుతాడు అని దీవిస్తాడు. తర్వాత యాకోబు చనిపోతాడు. యాకోబు జీవించిన సంవత్సరాలు 147. ఐగుప్తు దేశములో పదిహేడు సంవత్సరాలు జీవిస్తాడు. అప్పుడు యోసేపు యాకోబు శవమును సుగంధ ద్రవ్యములతో సిద్ధపరచ టానికి వైద్యులకు ఇస్తాడు. వారు నలుబది దినములు యాకోబును సుగంధ ద్రవ్యములతో సిద్ధపరుస్తారు. యాకోబు కోసం ఐగుప్తీయులు డెబ్బై రోజులు ఏడుస్తారు. తర్వాత కొంతకాలానికి యోసేపు కూడా చనిపోతాడు. యోసేపు జీవించిన సంవత్సరాలు నూటపది. అతడు తన ఎముకలను ఇక్కడ నుండి తీసుకొని పోవాలని వారితో ప్రమాణము చేయించుకుంటాడు.

పిల్లలూ! వచ్చే నెలలో మోషే కథ తెలుసుకుందాము.

## -: పాఠకులకు గమనిక :-

**ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్‌సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు**

**-ఎడిటర్**

### చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

సాక్ష్యము

# వై.యస్. వెంకటరెడ్డి

అది క్రీ.శ.19వ శతాబ్దపు చివరి భాగం. అప్పటిలో చెన్నై రాష్ట్రానికి చెందిన కడప జిల్లా, పులివెందుల తాలూకా, బలపనూరు గ్రామంలో సామాన్యరైతు యెడుగూరు పుల్లారెడ్డిగారు, ఆయన సతీమణి అచ్చమ్మగారు జీవించే వారు. వీరి యిల్లు ఒక సందులో ఉన్నందున వీరికి సందింటి వారని పేరు వచ్చినది. (యెడూగూరు సందింటివారు). దీని వలన వీరు వై.యస్.కుటుంబికులని ప్రసిద్ధి వచ్చినది. పుల్లారెడ్డి దంపతులకు ఒకే కుమార్తె మంగమ్మగారు, ఒకే కుమారుడు వెంకటరెడ్డిగారు, ఈ వెంకటరెడ్డిగారు సనాతన హిందూమత భక్తిగలవారై, తానే భజనలు నేర్పించు శక్తి గలవారై, దీక్షాస్నానమాచరించి, రుద్రాక్షలు ధరించువారై నను ఆత్మశాంతిని, లోకరక్షకుడగు యేసుక్రీస్తులో కనుగొన్నారు, మాదిరిగా జీవించారు. కొన్ని శ్రమలు వచ్చినను ప్రభువు వీరిని, వీరి సంతానాన్ని బహుగా దీవించారు, హెచ్చించారు. ఈ వై.యస్. వెంకటరెడ్డి గారి జీవితచరిత్ర ఎంతైన తెలిసికొనదగినది. వీరిది సవాలు సాక్ష్యం! వెంకటరెడ్డిగారు క్రీ.శ. 1885లో పుల్లారెడ్డి దంపతులకు బలపనూరు సమీపంలోని కోరగుంట్లపల్లెలో జన్మించారు.వీరు బలపనూరులో పెరిగి, తమ పిల్లల హైస్కూలు చదువుకొరకు పులివెందుల వచ్చి, అక్కడ స్థిరపడినారు వెంకటరెడ్డిగారు బాల్యంలో భట్రాజుల వద్ద విద్యనభ్యసించారు. భారత, భాగవత సత్‌గ్రంథాలు, గణిత ప్రబోధం నేర్చుకొని తోడి విద్యార్థులకన్న ఉన్నతంగా ఉండేవారు. 1896లో నాల్గవ తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రథమునిగా ఉత్తీర్ణులు కాగా మహాభారతము, రంగనాథ రామాయణము వీరికి బహూకరించారు.ఆనాటి రాయచోటి హెడ్‌మాస్టర్‌గారు వెంకటరెడ్డిగారిని ఇంగ్లీషు విద్యాభ్యాసంచేయమని, గవర్నమెంటు స్కాలర్‌షిప్పు ఇప్పించెదమని ప్రోత్సహించారు. కాని వీరి తల్లిదండ్రులు ఒకే కుమారుని విద్యకోసం పరస్థలమునకు పంపసుముఖత చూపలేదు. "నాయనా, నీవు తెలుగు నేర్చుకుంటే మన సేద్యపు పని చాలు" అన్నారు. అందువల్ల వీరు విద్యలో ఎక్కువ కొనసాగలేదు. వెంకటరెడ్డి గారు తన కుల వృత్తియగు వ్యవసాయమందుశ్రద్ధాసక్తి గలిగి తల్లిదండ్రులను తృప్తిపరచేవారు. ఈయనకు బాల్యము నుండి మతాసక్తి మెండు. వీరి మేనమామ చిన్న కొండయ్య గారు తెలుగు పండితులు, వీరు వెంకటరెడ్డిగార్కి భారతం, భాగవతం, రామాయణం, నీతివాక్యాలు, శ్లోకాలు నేర్పించారు. వెంకటరెడ్డిగారు దైవభక్తి గలవారై హరికథలయందు ఉత్సాహం చూపించేవారు. బోణాల లక్ష్మమ్మ అను కన్యామణితో వెంకటరెడ్డిగార్కి వివాహం జరిగింది. కొంతకాలం సంతానం లేదు. "అపుత్రస్య గతిర్నాస్థి" అను వేదసూక్తిని ఎరిగిన వేదాంత పరిబోధకులగు వెంకటరెడ్డి గారు సంతానం కోసం రాజుపాలెం మంగమ్మగారిని పెండ్లి చేసికొన్నారు. మంగమ్మగారికి పెద్ద కొండారెడ్డి గారు జేష్ఠపుత్రుడు. తరువాత లక్ష్మమ్మగార్కి చిన్నకొండారెడ్డిగారు జన్మించారు. లక్ష్మమ్మగారు పరమపదించగా మంగమ్మగారు పిల్లలను పెంచారు. పిల్లల హైస్కూల్ చదువుకొరకు వెంకటరెడ్డి దంపతులు పులివెందులకు వచ్చి, భూమిని కొని, అక్కడ స్థిరపడినారు. వెంకటరెడ్డి అత్తగారి ఊరిలో కవితాసక్తి, హిందూ మతాసక్తి గల కృష్ణమరాజు అను భట్రాజు హిందూమత విషయాలు వీరికి బోధించారు. అందువల్ల స్వయంగా భజనకూటాలు జరిపించే యోగ్యత వీరికి వచ్చినది. వెంకటరెడ్డిగారు మనశ్శాంతి కొరకు పురాణాలు పఠించేవారు, గురువుల నాశ్రయించేవారు, పుణ్యక్షేత్రాలు దర్శించేవారు, బీదలనాదరించి దానధర్మాలు చేసేవారు, దీక్షాస్నానం పొంది మెడలో రుద్రాక్షలు, నొసట విభూది ధరించి 'నమఃశివాయ" మంత్రం జపించేవారు, పంచాక్షరి జపించుటవలన కష్టములు, కాయిలాలు పోయి మేలు కలుగునని నమ్మేవారు. అనుదినం దైవారాధన, భజనలు జరిపేవారు. వెంకటేశ్వరుని కొలిచి ఆ మక్కువతో తన పిల్లలు ఐదుగురిని 'వెంకట' అను పేరు కలుపుతూ నామకరణం చేశారు. అయినా ఆయన హృదయమందు మార్పురాలేదు.

బలపనూరు పచ్చని పైరుపంటలకు నిలయమైనట్లు వెచ్చని రాజకీయాలకు నిలయమైనది.గ్రామ రైతులు

త్రాగుబోతులై బీదలను బాధపెట్టి దౌర్జన్యం చేసేవారు. వెంకటరెడ్డిగారు ఒకరిని దెబ్బకొట్టినవాడు కాదు, దెబ్బతిన్న వాడు కాదు. కాని గ్రామంలో దౌర్యన్యాలను అరికట్టాలని ఆయన పార్టీకి నాయకత్వం వహించారు. దీనితో దౌర్జన్య కారులు ఆయనను అంతం చేయాలని ప్రయత్నించి విఫల మయ్యారు. అట్టి సమయంలో వెంకటరెడ్డిగారు పలుమారులు న్యాయస్థానానికి వెళ్ళారు. ఎన్నో గడ్డుపరిస్థితులను ఎదుర్కొని అనాథలకు ఆపద్భాంధవునిగా సహాయం చేశారు. ఒకవైపు మతాసక్తితోను, మరొకవైపు పార్టీ నాయకునిగా పేరు గడించారు. విరోధులు ఎక్కువైనందున ఏ విపత్తు కలుగునో నని వీరి తల్లి, అక్క రాత్రులు వంతుల ప్రకారం మేల్కొని కాపాడవలసి వచ్చింది. ఆయనను ఖూనీ చేయాలని ప్రయత్నించిన వారిలో ఒకరిని స్నేహితులు పిస్తోలుతో కాల్చగా వెంకటరెడ్డిగారు న్యాయస్థానం తిరగవలసి వచ్చింది. పిదప ఆ గ్రామంలో మరొక హత్యలో పట్టుబడినవారు ఉరిశిక్ష అనుభవించారు. ఆ దినాలలో ఎదుటి పార్టీని బలపరచిన ఒక ఇన్‌స్పెక్టర్‌పై కల్పనా కేసుపెట్టి, మేజిస్ట్రేటు కోర్టులో ఆయనపై వెంకటరెడ్డిగారు సాక్షిగా ఉన్నారు. ఆ సబ్‌ఇన్‌స్పెక్టరుగారు బయటకు వచ్చి "ఏమయ్యా, మెడలో రుద్రాక్షలు ధరించావు, విభూది ధారణ చేసినావు కోర్టులో నా మీద అన్ని అబద్ధములు చెబితివే" అని ప్రశ్నించాడు. ఇది వెంకటరెడ్డిగారికి కలవరం కల్గించినది. తన గురువులు కూడ తనవలె అంతో యింతో పాపమునకు ఒడిగట్టిన వారని గ్రహించారు. నిజదేవుని ఎలా కనుగొనాలి? పాప బంధము నుండి విముక్తి ఏలాగు కల్గుతుంది? అని తల పోశారు రెడ్డిగారు. బలపనూరులో బడిపంతులుగా పని చేసిన ఉప్పలపాడు ఐజయ్యగారు వెంకటరెడ్డిగారికి క్రొత్త నిబంధన ఇచ్చి 'దయచేసి దీనిని బాగుగా చదవండి. మీ కిష్టములేకున్న వాపసు ఇవ్వండి" అన్నారు.

క్రైస్తవమతం పరాయి మతమని, మాల, మాదిగలకే చెల్లునని, వారి సాహిత్యం చవిసారం లేనిదని అప్పట్లో రెడ్డిగారి అభిప్రాయం. దానిలోని తప్పులను కనుగోవాలన్న ధోరణితో క్రొత్త నిబంధన తెరువగా యోహాను 10:11లో "నేను మంచి గొఱ్ఱెల కాపరిని" అని కనబడినది. దానితో "వెఱ్ఱివారగు గొల్లవారితో సమానుడగు యేసుక్రీస్తుతో నాకేమి పని" అని క్రొత్త నిబంధనను ఆయన ప్రక్కన పెట్టారు. అంతలో ఆయుర్వేద వైద్యులు మదూరు వాస్తవ్యులు నంబి నరసయ్యగారి స్నేహంతో సువార్త పరిచయం జరిగినది. అప్పట్లో క్రైస్తవులు మాంసాహారులని, పునర్జన్మ లేదందురని ఆయనకు కష్టంగా ఉండేది, కాని మంగమ్మగారు నిండు చూలాలిగా, రక్తహీనతతో ఉండగ యేసుప్రభువు దర్శనమై, సుఖమైన కాన్పు కలుగునన్నారు. తదుపరి ఆదివారమే సుఖమైన కాన్పు కలిగి కుమారునికని దేవరాజారెడ్డి పేరు పెట్టారు. వీరికి విశ్వాసం ఎక్కువైనది. వైద్యులు నరసయ్య గారు బోధించే విషయాలతో వెంకటరెడ్డి గారిలో కలవరం కలిగింది. ఒకవైపు "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమిం పుము" (మత్త22:39), అని విని తన పంచాక్షరి జనమంత్రం నిష్ప్రయోజనమేమోనని నిరాశపడినాడు ఈ సంశయా వస్థలో మరొకటి జరిగింది. తనకు దీక్షాస్నానమిచ్చిన గురువు లింగమూర్తి తన తమ్మునితో విరోధం చూపగా వెంకటరెడ్డిగారికి గందరగోళమేర్పడినది. క్రీస్తు "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుమని చెప్పియుండగా తన తమ్ముని ప్రేమింపలేని ఈ గురువు తానేమి కడతేరగలడు? మిగతా వారినేమి కడతేర్చగలడని నిరాశ కలిగింది. అదే సమయంలో పులివెందుల హెడ్‌మాస్టర్‌గా రగుమన్నేరు శ్రీరాములుగారు అన్ని మతాలలోని లోపాలు గ్రహించి క్రీస్తు నంగీకరించినవారు గనుక పునర్జన్మను గూర్చి, మాంస భక్షణను గూర్చి వెంకటరెడ్డిగారి సంశయాలు తీర్చి నెమ్మది కలిగించారు. ఇట్లు ఐజయ్యగారు, డా॥ నర్సయ్య గారు, శ్రీరాములుగారు, రె.వ.భద్రప్పగారు, రెవ.జాన్ పాపయ్య గారు, తిమోతిగారు మొదలగు భక్తుల పరిచయం, క్రొత్త నిబంధన వచనాల మూలంగా క్రీస్తు లోకరక్షకుడని ఆయన కార్చిన రక్తం వలన పాపికి రక్షణ కలదని రూఢియైనది. ఒక రాత్రి తన యింటి వారిని పిలిచి "గ్రుడ్డి వాడు గ్రుడ్డివానికి దారి చూపలేడు. పాము కాటుతో విష మెక్కిన వాడు తేలు కుట్టినవాని బాధ నివారింపలేడు. అట్లే అనేక మైన పాపములలో హిందూ గురువులుగాని, వారు చెప్పు దైవములుగాని మనలను రక్షింపలేరు. పాపి పశ్చాత్తాపపడి లోకమును మోసికొని పోవుచు సిలువలో బలియైన క్రీస్తు రక్తం వలన రక్షణ పొందగలడని నేర్పించారు. వెంకటరెడ్డి గారు క్రీస్తునంగీకరించి, క్రీస్తును గూర్చి బోధింపగా కుటుంబి కులు "ఇదేమి? మాల మతము బోధిస్తున్నావు" అన్నారు.

స్నేహితులు "వెంకటరెడ్డిగారికి పిచ్చి పట్టలేదు కదా?" అన్నారు. మరికొందరు "నీకెందుకు, మాలమాదిగల మతము? రేపు నీ బిడ్డలను తక్కువ వారికి ఇయ్యవలసి వచ్చును. కులహీనులు నీ యింటికి వచ్చి పెత్తనము చేయుదురు. నీకెందుకు క్రైస్తవ మతము? నీ కులము. నీ బంధుత్వము. నీ హోదాను చూడమని బోధించారు. వెంకట రెడ్డిగారు కలవరపడక "నన్ను ప్రేమించి, నా కొరకు ప్రాణ మిచ్చిన క్రీస్తు కొరకు వీటిని సంతోషముగా భరిస్తాను" అన్నారు.

"నమ్మి, బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" అని ప్రభువు పరిష్కారంగా చెప్పినందున నమ్మినందుకు గుర్తుగా ప్రభువు ఆజ్ఞప్రకారం బాప్తిస్మం పొందాలని వెంకటరెడ్డిగారు సిద్ధమయ్యారు. బాప్తిస్మం పొందితే బంధువులు, స్నేహితులు వలన తొందరలు కలుగునని, మనము ప్రార్థన చేసికొన్న చాలునని కుటుంబీకులు తలంచారు. కాని తప్పక బాప్తిస్మం పొందాలని వెంకటరెడ్డి గారు 1925లో ఒక రోజు రెవ. భద్రప్పగారిని, నరసయ్యగారిని, శ్రీరాములుగారిని, వేమ నారాయణరెడ్డి గారిని, గంగిరెడ్డిగారిని పిలిపించారు. ఆ రోజు ఇంట్లో బంధువులవల్ల గొప్ప గందరగోళం జరిగినది. "మీకు మాకు ఇక్కడికి సరి, ఈ దినమే ఆఖరుదినం. మీ యింటికి మేము బొత్తిగ రాము. మా యింటికి మిమ్మును బొత్తిగ రానియ్యము. మీ పిల్లలకు పెండ్లికావలసి యున్నది. మిమ్మును బావికి రానియ్యము",అని బహునిష్ఠూరంగా మాటలాడినారు. 'ఎన్ని కష్టాలు వచ్చినా పరవాలేదు. నమ్మిన ప్రభువునే వెంబడిస్తాం. యేసుప్రభువు నిజమైన దేవుడని" వీరు బదులు చెప్పారు. కొందరు బాప్తిస్మం నిదానంగా తీసుకోవచ్చన్నారు. వీరి తల్లి, అక్క కూడా అందరి సమ్మతితో నిదానంగా బాప్తిస్మం పొందవచ్చన్నారు. గాని వెంకటరెడ్డిగారు వెనుదీయలేదు. "ఒకవేళ ఈ రాత్రికి దేవుడు పిలిచిన, నేనేమి చేయగలను. ఆక్షేపణ చేయవద్దు. నేను మాత్రం ఈ ప్రేరణను మానుకోను" అన్నారు. నా కొఱకు ప్రాణమిచ్చిన క్రీస్తు కొరకు ఎన్ని శ్రమలైనా భరిస్తా నన్నారు. అంతటితో ఆయన అమ్మ, అక్క, భార్య వచ్చి, "కష్టంరాని, సుఖంరానీ, నీతోనే అని చేతులు కలిపారు. ఆ రోజు యింటిలోని ఆడువారు ఒకరినొకరు పట్టుకొని ఏడ్చుచు "మనము ఒకరినొకరు చూచుకొనుటకు ఇదే ఆఖరు దినము" అని ప్రలాపించారు. వెంకటరెడ్డిగారు మాత్రం బంధుమిత్రుల దూషణలు దీవెనలుగా భావించి కుటుంబ సభ్యులతో పదిమంది భద్రప్ప గురువుల వారితో బాప్తిస్మం పుచ్చుకొన్నారు. క్రైస్తవమతం నుండి విడిపించి, హిందూమతంలో చేర్పించాలని గ్రామస్థులు ప్రయత్నించారు. బలపనూరు గ్రామానికి అశ్వర్థనారాయణరెడ్డి గారు లౌకిక వ్యవహారములందు ఆరితేరిన పెద్ద, తండ్రి సమానుడు, సమయోచిత సహాయకుడు, బహుప్రయోజనకారి, ధైర్యశాలి వరుసకు వెంకటరెడ్డిగారి పినతండ్రి. గ్రామస్థులు నారాయణ రెడ్డిగారి దగ్గరకు పోయి "వెంకటరెడ్డిగారిని పిలిపించి క్రైస్తవమతము మానుకొనునో లేక వెలివేయవలెనో అడుగ వలసినది" అని అన్నారు."ఇంతమందికి విరుద్ధమైన పని వద్దు. దీనిని మానుకోనిచో తొందరలు వచ్చును" అని నారాయణరెడ్డిగారు నచ్చచెప్ప చూశారు. కాని "నా కొరకు ప్రాణమిచ్చిన క్రీస్తును విడిచి నేనుండజాలనని వెంకటరెడ్డి గారు వినయంగా జవాబిచ్చారు. వెలివేయాలన్న గ్రామస్థులతో నారాయణరెడ్డిగారు ఈ విధంగా చెప్పారు. "వెంకట రెడ్డిగారిని దేనినిబట్టి వెలివేయవలెను? లోకము పలు విధములుగా ఉన్నది. ఒకడు విష్ణువు దేవుడనును, మరొకడు ఈశ్వరుడు దేవుడనును, వేరొకడు ఆంజనేయులు దేవు డనును, ఇంకొకడు పీర్లకు మొక్కగా కలిగిన కుమారునికి ఫకీరారెడ్డి అని పేరు పెట్టి పీర్లను దేవుడని భావించును. ఒకడు పాము నాగదేవత అని పుట్టలో పాలుబోసి మొక్కు చున్నాడు. మరొకడు బసవేశ్వరుడు దేవుడని రాతితో చేసిన ఎద్దును పూజిస్తున్నాడు. వీరిలో ఎవరిని మనం వెలివేయలేదు గదా! కొందరు కల్లు, సారాయి త్రాగుచున్నారు. ఒకడు మరొక స్త్రీతో వ్యభిచరిస్తున్నాడు. మరొకడు అబద్ధములు, మోసములు చేసి జీవిస్తున్నాడు. దొంగవృత్తితో జీవించే అనేకులు మన కులంలో ఉన్నారు. వారిలో ఎవరిని వెలి వేయలేదు. వెంకటరెడ్డిగారు ఏ దుర్మార్గము చేయకుండ, తాను నమ్మిన దేవుని ప్రార్థించుకొందునని చెప్పుచున్నాడు. గనుక ఏ దోషమునుబట్టి ఆయనను వెలివేయవలెను? పెద్ద వారైన మీరు ఎందుకు ఇంతపనికిరాని యోచన చేయు చున్నారని చెప్పి వారిని విఫలులుగా చేసెను. ఆ మూక నారాయణరెడ్డిగారితో "నీవిట్లు మాటలాడుటబట్టి గదా వెంకటరెడ్డి తన పట్టు గెలిపించుకొన చూస్తున్నాడు. నీకు

ఇష్టమైతే మీ యింట్లోకి చేర్చుకొనుము. మేము మాత్రం వెంకటరెడ్డిని మా ఇండ్లకు, మా బావికి రానివ్వమని అన్నారు.

వెంకటరెడ్డి గారు క్రైస్తవుడు కాగా గ్రామంలో గుసగుసలు బయలుదేరినవి. చాకలిని, మంగలిని ఇంటికి రానివ్వలేదు. బావికి నీళ్ళకు రానివ్వలేదు. బంధువులు, స్నేహితులు వీరి యింటకి వచ్చుట మానిరి. ఉత్సవములకు ఆహ్వానించుట మానిరి గాని వెంకటరెడ్డిగారు దిగులుపడలేదు. తాను నమ్మిన దేవుడు ప్రతి కష్టము నుండి కాపాడగలడని నమ్మి ప్రార్థించే వారు. "లోకములో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడి నేను లోకమును జయించియున్నాను" అను వాక్యము ఆయనకు నెమ్మది ఇచ్చినది. కాలము గడిచిన కొలది పరిస్థితులు మెరుగైనవి, అభ్యంతరాలు తొలగినవి. గ్రామంలో కక్షలు నశించినవి, ఖూనీ మాటయే లేదు. వెంకటరెడ్డిగారు క్రైస్తవులైనప్పటి నుండి గ్రామానికి శాంతి, అభివృద్ధిచేకూరినవని జిల్లా వెటర్నరీ ఆఫీసర్ జాకబ్‌గారు 1946లో ప్రశంసించారు. వెంకటరెడ్డిగారి సేవా ఫలితంగా పలువురు మారిపోయారు. వారిలో నరిసిరెడ్డిగారు, రామిరెడ్డిగారు, గురమ్మగారు ముఖ్యులు. రెడ్డిగారి మార్పుతో శత్రువులు మిత్రులయ్యారు. కూలీలు కుటుంబీకులవలె చనువుగా ఉండేవారు. గతంలో అంటరానివారు వంటగదిలోనికి కూడ వచ్చేవారు. రెడ్డిగారు వ్యవసాయం చేసేవారు. సర్కారు కాంట్రాక్టు పనులు నమ్మకంగా చేయించేవారు. కాంట్రాక్టు, వడ్రంగి, బేల్దారు, పెయింటింగ్ మొదలగు పనులలో తర్ఫీదు ఇచ్చేవారు. బలపనూరు గ్రామానికి ఒక నర్సును ఆహ్వానించి గర్భిణీ స్త్రీలకు చిన్న జబ్బులకు వైద్య సేవ ఏర్పాటు చేశారు. విద్యా సౌకర్యములు కూడ కలిగించారు. పెద్ద కుమారులిద్దరికి రైతు కుటుంబాలలో క్రైస్తవులకిచ్చి పెండ్లిచేశారు. మార్పుకు ముందు ప్రముఖునిగా ఉండగోరిన వెంకటరెడ్డిగారు సేవకునివలె దీనులైవారు. న్యాయమైన రాబడితో తృప్తులైనారు. ఇంటి ఖర్చులకు, పిల్ల చదువులకు రాబడి చాలనందున ఇంటి పనులను మంగమ్మగారికి, చిన్న కొండారెడ్డి గారి కప్పగించి వీరు 1934లో పెద్ద కొండారెడ్డిగారితో కలసి మైసూర్ రాష్ట్రంలో జోగ్‌ఫాల్స్‌కు వెళ్లి నాలుగు సంవత్సరాలు కాంట్రాక్టు పనులుచేశారు. అక్కడ ఉబ్బసము వచ్చినందున ఈయన పులివెందులకు చేరుకున్నారు. కుమారుడు మాత్రం అక్కడే నిలిచిపోయారు.

మంగమ్మగారు బలపనూరులోని చెన్ని అను పేరుగల గ్రుడ్డివృద్ధురాలు అన్నము కొరకు ఊరంతా తిరుగులాడుట చూడలేక ఆమె చనిపోవు వరకు పోషించారు. వస్త్రము లిచ్చారు. ఆమె అంత్యక్రియలు జరిపించారు. వెంకటరెడ్డి గారికి మత్తయి 5:23,24 ప్రకారం క్షమాపణ, సమాధానం చాలా ప్రియమైనవి. "మొదట నీ సహోదరునితో సమాధానపడి తరువాత నీ అర్పణ చెల్లించుము". దీనిని గుర్తించిన వెంకటరెడ్డిగారు ప్రతి దినము పరీక్షించుకొని, తన రహస్య ప్రార్థనలో కన్నీరు కార్చి మంచి మనస్సాక్షితో పడకకు వెళ్ళేవారు. ప్రతిదినం పిల్లలతో కలిసి కుటుంబ ప్రార్థన జరిపేవారు. కీర్తనలు మనస్ఫూర్తితో పాడేవారు. లేఖనాలు చదివేవారు. ఎన్ని పనులున్న యింటి వారందరూ ఆదివారం ఆరాధనకు పోవలసినదే. కూలీలు కూడ ప్రతిపని ప్రార్థనతో ప్రారంభించేవారు. వీలు కలిగినప్పుడెల్ల సువార్త ప్రకటించేవారు. రాత్రులందు కూలీల పిల్లలకు విద్యనేర్పేవారు. అట్టి పిల్లలు పలువురు ఉద్యోగులయ్యారు.

ప్రభువునందు విశ్వసించిన వెంకటరెడ్డిగారిని ప్రభువు ఎంత దీవించెనో గమనించండి. వీరి సంతానం దేవుని దీవెనతో నెమ్మదిగా వృద్ధిచెందినది. ప్రభువు వీరిని హెచ్చించాడు. వెంకటరెడ్డిగారి విశ్వాసాన్ని మన్నించాడు. తన భక్తులకు ప్రభువు విడువడు. విశ్వసించువాడు. సిగ్గుపడడు. సంశయింపక ప్రభువునందు విశ్వసించండి. కృప మనకు తోడైయుండుగాక!

**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# లోకంతీరు

**(పుట్టుక చావు మధ్య సంబరం)**

## మరణము (చావు)

**బ్రదికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చిన వారు ఏమియు ఎరుగరు; వారి పేరు మరువబడి యున్నది, వారికిక ఏ లాభమును కలుగదు. వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయ పడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు" ప్రసంగి 9:5,6.**

ఆది దంపతులైన ఆదాము, హవ్వల ద్వారా సర్వమానవాళికి సంక్రమించిన ఈ చావు మనుష్యులను దుఃఖసంద్రములో ముంచి వేస్తుంది. మరణము చాలా భయంకరమైనది. చావుకి పక్షపాతము లేదు. ప్రతి ఒక్కరిని సమానంగా చూస్తుంది. పేద, గొప్ప, కులము, మతము, వర్ణము అన్న బేధము లేకుండా అందరికీ వర్తిస్తుంది. కొన్ని కోట్ల ఆస్తి ఉన్నవాడు కూడా చావాల్సిందే. చావంటే అందరికీ భయమే. చావకుండా వుండటానికి ఎంతో డబ్బు ఖర్చు చేస్తారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు అయినా చచ్చిపోతారు. విచిత్రమేమిటంటే, నేను చస్తాను కదా అని చచ్చే వరకు చావు గురించి ఎవ్వరూ ఆలోచించరు. అందుకే చచ్చే దాక చాలా ధీమాగా బ్రతుకుతుంటారు. మేమెప్పటికీ చావము అన్నట్లు డబ్బు సంపాదించటంతోనే కాలం వెళ్ళబుచ్చుతుంటారు. ఒకవేళ ఎవరైనా మేము ఎప్పుడు చనిపోతామో తెలియదు కదా అని ఆలోచించే వారు డబ్బు కూడబెట్టుకోవాలన్న ఆసక్తి కనపరచరు. చాలామంది డబ్బు సంపాదించటానికి తమ బ్రతుకును వెళ్ళబుచ్చుతుంటారు.

**చావు**

**ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది.3:18)**

కీర్తనలు 90:10లో వ్రాయబడిన ప్రకారము నరుల ఆయుష్కాలము డెబ్బై సంవత్సరాలు అని, ఒకవేళ అధిక బలముంటే ఎనభై సంవత్సరాలు అని దైవజనుడైన మోషే తన ప్రార్ధనలో తెలియజేశాడు. అయితే దేవుడు ఇచ్చిన ఆయుష్కాలము అంతా అనుభవించకుండానే అర్ధాంతరంగా చనిపోయే వాళ్ళు ఉన్నారు. వారి వారి క్రియల ఫలితంగా మనుష్యులు చావు దగ్గరకు పోతుంటారు. దేవుడు వారికిచ్చిన ఆయుష్షని వారే తగ్గించుకుంటారు. దేవునికి విధేయులుగా ఉండే వారు వారి పూర్తి ఆయుష్కాలమును అనుభవిస్తారు. "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట దీర్ఘాయువునకు కారణము భక్తిహీనుల ఆయుష్షు తక్కువై పోవును" అని సామెతలు 10:27లో ఉంది. అంటే భక్తిహీనులు త్వరగా చనిపోతారు, దేవునికి లోబడి వుండేవారు ఎక్కువకాలం బ్రతుకుతారు. "మరణము తప్పించుట ప్రభువైన యెహోవా వశము" అని కీర్తనలు 68:20లో వ్రాయబడిన ప్రకారము మనుష్యులు అర్ధాంతరంగా చావకుండా దేవుడు మరణము నుండి తప్పిస్తాడు. దేవునియందు భయభక్తులు కలిగి వుంటడం దీర్ఘాయువును ఇస్తుందని తెలియక ఎంతో మంది తమ ఆయుష్షును పెంచుకోడానికి ఎంతో డబ్బు ఖర్చు చేసి రకరకాల మార్గాలు ఎంచుకుంటారు. ఏ రోగము లేకపోయినా తరచుగా హాస్పటల్స్‌కి వెళ్ళి ఆరోగ్యం ఎలా ఉందో పరీక్షించుకుంటుంటారు. ఇంక ఏదైనా బి.పి., షుగరు, గుండె, కాలేయ సమస్యలు ఉన్నవాళ్ళ సంగతి చెప్పనక్కర్లేదు. ప్రతిరోజూ మందులు మింగాల్సిందే. చచ్చే దాక మందులతోనే ప్రాణాలు నిలబెట్టుకోవాల్సి పరిస్థితిలోకి వెళ్ళిపోతారు. మందులు మింగకపోతే చస్తారు. **(సశేషం)**

**10వ పేజీ తరువాయి....**

కోపడానికి ఆమె యెదుట నిలుచున్నాడు. రాజు తిరిగి వచ్చేటప్పటికి ఎస్తేరు దగ్గర హామాను పడియుండడం చూచి మరింత కోపంతో బటులను పిలువగానే వారు హామాను ముఖానికి ముసుగు వేశారు. అంతేకాక హామాను మొర్దెకైని ఉరి తీయడానికి తయారుచేసిన ఉరికొయ్యను గూర్చి రాజుకు చెప్పగానే దానిమీదే హామానును ఉరితీయమని ఆజ్ఞ ఇచ్చాడు. వెంటనే అది అమలు జరిగింది కూడా! అప్పుడు రాజు ఆగ్రహం చల్లారింది. ఎస్తేరు తన జనులను రక్షించుకుంది. తన జాతి అంతంకాకుండా కాపాడుకో గలిగింది. అందుకు తన ప్రాణానికి తెగించి, ధైర్యంగా ముందుకు సాగడమే కాక చాలా తెలివిగా వ్యవహరించింది.

"దేవుడు" అనే మాట ఎస్తేరు గ్రంథంలో ఎక్కడా కనబడదు. అయినా తన జనుల యెడల ఆయన చూపించిన అత్యధిక కృప వారిని కాపాడుటకు ఆయన చేసిన ఆశ్చర్యకార్యాలూ ఇందులో కనబడుతున్నాయి. ఎస్తేరు దేవుని సహాయం లేకుండా ఇదంతా చేయలేదు. తాను రాజు ఎదుటకు వెళ్ళక ముందు తాను, తన జనులు చేసిన మూడు దినాల ఉపవాసంలో ప్రార్థనకు జవాబు లేకుండ పోదు. వారి ఉపవాస ప్రార్థనా ఫలితంగానే ఎస్తేరు ప్రాణత్యాగానికి తెగించే ధైర్యమూ పట్టుదలా కలిగాయి. హామాను యెదుటనే అతని దోషాన్ని, అతని క్రూరత్వాన్ని రాజుతో చెప్పగల ధైర్యం ఆమెకు కలిగింది. తన జనులపై ఆమెకు గల ప్రేమాభి మానాలు ఆమెను ప్రాణత్యాగానికి కూడా వెరువనీయలేదు.

"నేను నశించిన, నశించెదను" అని గొప్ప తీర్మానం చేసింది. చాలా చిన్న వయసులో రాణిగా ఒక గొప్ప ఉన్నత స్థితికి వచ్చినా తన పూర్వపు స్థితిని మరిచిపోలేదు. తన జనులను మర్చిపోలేదు. తనను పెంచిన మొర్దెకైకి చివరివరకు లోబడింది.

ఆమె వినయమూ, విధేయతా, భక్తి, విశ్వాసమూ, ధైర్యమూ, పట్టుదలా, విజ్ఞానమూ, వివేకమూ యూదా జాతిని రక్షించడానికి తోడ్పడింది. ఇది దైవ నిర్ణయం. అప్పుడే యూదాజాతి అంతా నశించివుంటే యూదులందరు సంహరింపబడితే క్రీస్తు ఒకవేళ ఈ లోకానికి రాకపోయి ఉండవచ్చేమో! అప్పుడు మానవాళికి రక్షణ కలుగకపోయి ఉండేదేమో! ఎస్తేరు మంచి గుణాలు యూదా జాతికే కాక మానవాళి రక్షణకు కూడ ఉపయోగపడ్డాయి. అందుకే ఎస్తేరు పారశీక రాజైన అహష్వేరోషుకు రాణిగా నిర్ణయింపబడింది.


మనలో ఒకొక్కరిని ఒక్కొక్క పనికి దేవుడు నిర్ణయించి ఆయా స్థలాల్లో స్థిరపరిచాడు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎన్ని కష్టాలు వచ్చినా! ప్రాణానికి తెగించి అయినా ఆయన చిత్తాన్ని నెరవేర్చగలిగే గుణాలు మనలో ఉన్నాయా? ఆయన చిత్తాన్ని నెరవేర్చాలనే గురితో ముందుకు సాగుటకు మంచి గుణాలను అలవర్చుకొని ఎస్తేరు వలె "నక్షత్రము" గా ప్రకాశించుటకు పరిశుద్ధాత్మ దేవుడు మనందరికి సహాయం చేయును గాక!

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబంధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్థ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ. 5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించబడును. ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడు తుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి.

## ఈ నెల ప్రశ్న -అక్టోబర్-2017

**రాహేలు సమాధి ఎక్కడ ఉన్నది?**
(1సమూయేలు)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**సెప్టెంబర్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : మహ్లోను (రూతు 4:10)

1) యన్. ప్రేమలత, కడప
2) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు
3) శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్, అనంతపురం జిల్లా
4) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం,
5) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
6) యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం, ప్రకాశంజిల్లా
7) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
8) శ్రీమతి వై.కె. సత్యసారధి, హైదరాబాద్
9) శ్రీమతి జయమ్మ లాబాను, గుంతకల్లు
10) శ్రీ పి.చిన్నారావు,విజయవాడ,కృష్ణాజిల్లా
11) సూజన్ ప్రిన్సి, జడ్చర్ల
12) కె. యెషయా, రామగోపాలపురం, ప్రకాశంజిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి వి. శారాభాయి, భీమవరం**

**బైబిల్ క్విజ్ - 33 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **యం.విక్టోరియారాణి,** గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం
3) **పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
4) **కె. లక్ష్మిప్రియ,** ఒంగోలు, ప్రకాశం జిల్లా
5) **వి. సూజన్** ప్రిన్సి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
6) **ఆర్. ఇన్నయ్య,** గుంతకల్, అనంతపురం జిల్లా
7) **కె. రేచల్,** నర్సీపట్నం, శ్రీకాకుళం జిల్లా
8) **ఆర్. జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
9) **కె. లాజరస్,** కొయ్యలగూడెం, ప.గో.జిల్లా
10) **టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
11) **శ్రీమతి వి. శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
12) **శ్రీమతి ఎన్. ప్రేమలత,** కడప
13) **జి. రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
14) **యం.శ్రీకర్‌కుమార్,** జుజ్జూరు, వీరులపాడు(మం), కృష్ణాజిల్లా
15) **కె. యెషయా,** రామగోపాలపురం, ప్రకాశంజిల్లా
16) **పి. మహేష్‌బాబు,** కంభం, ప్రకాశంజిల్లా
17) **ఇ. విజయకుమార్,** రామగుండం, కరీంనగర్‌జిల్లా
18) **కె. ప్రేమారూత్,** నగరంపాలెం, గుంటూరు

లక్కిడిప్ ద్వారా **"లియో టాల్‌స్టాయ్"** అను రెండు పుస్తకములను బహుమతిగా పొందిన వారు :
**కె. ప్రేమారూత్,** నగరంపాలెం, గుంటూరు

## బైబిల్ క్విజ్ - 33 జవాబులు

**1.** ఆయన (దేవుని) మహిమతో (కీర్తనలు.72:19) **2.** నిన్ను (దేవుని) విసర్జించువారు (73:27) **3.** అవివేకులు (74:22) **4.** నీతిమంతుల (75:10) **5.** భూరాజులకు (76:12) **6.** వాత్సల్యత (77:9) **7.** హిమము (78:47) **8.** చెరలోనున్న వారి (79:11) **9.** నీ (దేవుని) కోపదృష్టి వలన (80:16) **10.** కీర్తనలు 81:12 **11.** దేవుని సమాజములో (82:1) **12.** కొండలను (83:14) **13.** యథార్థముగా ప్రవర్తించు వారికి (84:11) **14.** సత్యము (85:11) **15.** కీర్తనలు 86:19 **16.** సీయోను గుమ్మములు (87:2) **17.** చీకటి (88:18) **18.** నీతి న్యాయములు (89:14) **19.** 70 సం॥లు (90:10) **20.** ఆయన సత్యము (91:4)



# అక్షరయజ్ఞం



## బైబిల్ క్విజ్ - 34

కీర్తనలు 92 నుండి 111 వరకు

శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఏ పనులు చేయువారందరు పుష్పించుదురు?(92 అ)
2. యెహోవా ఎక్కడ బలిష్ఠుడు? (93 అ)
3. యెహోవా, దేనిని విడనాడువాడు కాడు? (94 అ.)
4. ఆ తరము వారు ఎంతకాలము దేవుని విసికించిరి? (95 అ.)
5. దేనినిబట్టి జనములకు ఆయన తీర్పు తీర్చును? (96 అ.)
6. యధార్థహృదయుల కొరకు ఏమి విత్తబడియున్నది? (97అ.)
7. ఆయన సన్నిధని చప్పట్లు కొట్టునవి ఏవి? (98 అ.)
8. ఆయన యాజకులలో ఎవరెవరు ఉన్నారు? (99 అ.)
9. యెహోవాను ఎలా సేవించాలి? (100 అ.)
10. ఎవరు తనకు పరిచారకులు అగుదురు అని దావీదు చెప్తున్నాడు? (101 అ)
11. ఆయన ఎవరి ప్రార్థన వైపు తిరిగియున్నాడు? (102 అ.)
12. నరుని ఆయువు ఎలా వున్నది? (103 అ.)
13. నరుల హృదయమును సంతోషపెట్టునది ఏది? (104 అ.)
14. 'యెహోవా వాక్కు అతని పరిశోధించుచుండెను'? రెఫరెన్స్ ఏమిటి(105 అ.)
15. భూమి నెరవిడిచి ఎవరిని మ్రింగెను? (106 అ.)
16. దేనిని చవిటిపఱ్ఱగా మార్చెను (107 అ.)
17. ఎవరి సహాయము వ్యర్థము? (108 అ.)
18. ఇదే యెహోవా వలన కలుగు ---. పూరించుము. (109 అ.)
19. ఎవరి క్రమము చొప్పున నీవు నిరంతరము యాజకుడవై యుందువని యెహోవా ప్రమాణము చేసెను? (110 అ.)
20. ఆయన తన ప్రజలకు ఎవరి స్వాస్థ్యము అప్పగించి యున్నాడు? (111 అ.)

**-: గమనిక :-**

మీ జవాబులను **SMS/Whatsapp** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 34"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"నా చిత్తానుసారుడు"**
**అను పుస్తకము (వెల రూ. 110 /-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు**

మరియు మీ

**ఫోన్ (మొబైల్) నంబరు**

తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు-16) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్-16) | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మీప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా | రూ. 200 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారథి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

**సెప్టెంబరు నెలలో చందాకట్టిన వారు**

| | |
|---|---|
| శ్రీ కె. లాజరస్, కొయ్యగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| పేరు తెలీదు (బ్యాంక్ అకౌంట్ ద్వారా 18వ తేది) | రూ. 300 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**